RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



# (రాగి అంబలి)పంపిణీ చేసిన రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఏ,సత్యనారాయణ గౌడ్

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణీ -మానవసేవ యే మాధవసేవ అంటూ వెంకటాపూర్ గ్రామ విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు అయిల్ సత్యనారాయణ గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణీ**




నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర తలకొండపల్లి మండలం వెంకటపూర్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఏ. సత్యనారాయణ గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణీ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ కుమారుడు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసుతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలోని (సింగిల్ విండో గోదాం)సహకార సంఘం కార్యాలయం దగ్గర అమాలి కూలీలకు రైతులకు, అంబలి పంపిణీ చేయడం జరిగిందని,గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని,మా నాన్న రిటైర్డ్ హెడ్మాస్టర్ సత్యనారాయణ గౌడ్ ఆదేశం



మేరకు రాగి అంబలి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బి నర్సింలు,అజీజ్,మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి .ఆరీఫ్,ఏ. శ్రీకాంత్ గౌడ్ ,టి కృష్ణయ్య గౌడ్,టీ రాఘవేందర్ గౌడ్,విజయ్ యాదవ్,సుధాకర్, షఫీ, రవి గౌడ్,గొర్రె చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయం లో ఘనంగా ' కే.జి. వర్సిటీ గ్రాడ్యుయేషన్' వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాస నగర్ లోని ఎస్. వి. యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల నందు విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే (పట్టా ప్రధానోత్సవం) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. చిన్నారి విద్యార్థులు తమ తొలి విద్యా అంకాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, ప్రాథమిక విభాగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు, డైరెక్టర్ ఉమా కిషోర్ విచ్చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, నాటికలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా అందరినీ ఆనందపరిచారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు, టోపీలు ధరించి, వేదికపై నడుస్తూ పట్టాలు అందుకుంటున్న దృశ్యం తల్లిదండ్రులను ముగ్ధులను చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ "పిల్లల భవిష్యత్తుకు పునాది పడేది ఇక్కడే. కేవలం చదువు మాత్రమే కాకుండా, వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే మా లక్ష్యం అని, చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ, వారి విద్యా ప్రయాణం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు . కే.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన ఉత్సాహం కలిగిస్తుందని, నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి తరగతిలో అడుగు పెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికీ మనస్ఫూర్తిగా




అభినందనలు, ఆశీస్సులు తెలియజేస్తూ, యూనివర్సిటీ స్థాయిలో డిగ్రీ పూర్తి చేసుకునే విద్యార్థులకు డిగ్రీ పట్టా ఇస్తున్నట్లుగా కే.జి. గ్రాడ్యుయేషన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు మరువలేని తీపి జ్ఞాపకంగా, ప్రోత్సాహాన్ని కలిగిస్తున్నందుకు ఆనందంగా వుందని తెలియజేశారు.డైరెక్టర్ ఉమా కిషోర్ మాట్లాడుతూ తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు. దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే వారి పనులు వారు చేసుకునేలా సూచించడం వలన వారిలో శ్రమైక జీవన సౌందర్యాన్ని తెలుసుకోగలగడంతో పాటు భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు అందరి విద్యార్థుల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నామంటూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన బోధన చేస్తున్నామంటూ వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ విద్యార్థులకు అభినందనలు, ఆశీస్సులు అందించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## 3 న ఆనందోబ్రహ్మ స్వర్ణ నంది పురస్కారాలు




ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మే 3న హైదరాబాద్ రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో స్వర్ణనంది పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహిస్తున్నట్లు ఖమ్మం మొగిలి ఎంటర్టైన్మెంట్స్ అధినేత మొగిలి గుణకర్ తెలిపారు. ఆనందోబ్రహ్మ శీర్షికన జరిగే ఈ వేడుకలో వివిధ రంగాలలో ప్రతిభావంతులైన వారికి సినీ ప్రముఖుల చేతుల మీదుగా స్వర్ణ నందులను ప్రదానం చేయబడతాయని, అనంతరం ప్రముఖ కళాకారులచే మిమిక్రీ,కామెడీ స్కిట్స్,స్టాండప్ కామెడీ,పేరడీ పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించబోతున్నట్లు వివరించారు. ఆసక్తి గలవారు 9848523351నంబర్ ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు.

## భద్రాద్రి రామాలయంలో దర్శనాల నిలిపివేత..!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22,( నేటి శు భోదయ),భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణ పనులలో భాగంగా దేవతా మూర్తులను బాలాలయం మరియు ఇతర ప్రాంతాలకు తరలించే "కళావాహన కార్యక్రమము" నిర్వహించనున్నారు. ఈ కారణంగా ఈనెల 26వ తేదీన ఆలయంలో దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు దేవస్థానం ఆలయ కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26తేదీన (ఆదివారం) దర్శనాల నిలిపివేత సమయం: ఉదయం నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు. అన్ని రకముల ఆర్జిత సేవలు మరియు సర్వ దర్శనాలు రద్దు చేయబడ్డాయి. తిరిగి ప్రారంభం: అదే రోజు మధ్యాహ్నం 03:00 గంటల నుండి భక్తులను యథావిధిగా దర్శనాలకు అనుమతిస్తారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భద్రాచల ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా, ఆలయ చుట్టుపక్కల ఉన్న దేవతామూర్తులను రంగనాయకుల గుట్టపై ఉన్న శ్రీ రామదాసు ధ్యాన మందిరం వద్ద గల బాలాలయంకు తరలిస్తున్నారు. అలాగే



అండాళ్ అమ్మవారు, లక్ష్మీతాయారు అమ్మవార్లను ప్రధాన దేవాలయ ముఖమండపంలోకి మార్చే ప్రక్రియను వైదిక పెద్దలు నిర్వహించనున్నారు. ఈ ఆధ్యాత్మిక క్రతువు దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఉదయం పూట దర్శనాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులందరూ ఈ మార్పును గమనించి సహకరించాలని కోరారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి - పేదల గడప వద్దకే సంక్షేమ పథకాలు - ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగింపు - ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్ల లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఖమ్మం నగరం 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గడప వద్దకే పథకాలను చేరవేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ప్రారంభించిన మంచి పథకాలను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు. అదనంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల రూపాయలు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు 6 వేల రైతు భరోసా, సన్న బియ్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆపద సమయంలో పేదలకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్నామని, పేద పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు 20 నుంచి 25 ఎకరాల్లో 2500 మంది విద్యార్థులు చదివే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నాయని, ఈ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాన్ని ఆపిందో చెప్పాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసిందని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే సుమారు 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు. త్వరలో రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందజేస్తామని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ చేయలేదని, ప్రజలు ప్రతిపక్షాల నిరాధార ఆరోపణలను గమనిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్షాలకు తగిన సమాధానం ఇచ్చి తమ ప్రభుత్వానికి మద్దతు తెలిపారని అన్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తుందని, ప్రజలు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల సొంత ఇంటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ




ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, అర్బన్ తహసీల్దార్ జయచందర్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులు వేగవంతం చేసి వర్షాకాలానికే గోదావరి జలాలు అందించాలి

**అధికారులు అలసత్వం వీడి పనులు ముమ్మరం చేయాలి గోదావరి జలాలతో ఉభయ జిల్లాలు సస్యశ్యామలం అవుతాయి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22,( నేటి శు భోదయ),సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గంలోని యతలకుంట లో ఉమ్మడి జిల్లా అధికారులతో కలిసి, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు నుంచి యతలకుంట వరకు సాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జులు, రోడ్డు క్రాసింగ్లు, కాలువ పనుల అమలులో ఉన్న లోపాలు, సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేసి, ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పర్యవేక్షణను మరింత పెంచాలని సూచించారుఅనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అలసత్వాన్ని విడిచిపెట్టి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు.యతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరిలో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తి చేయాలని, వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. చిన్నచిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.యతలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జున సాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల కు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా వేంసూరు, దమ్మపేట మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు .నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించవచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాల్లోని మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించడమే కాకుండా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేసి పినపాక నియోజకవర్గంలో 16,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు.సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు,ఉభయ జిల్లాల ఇంజనీరింగ్ ఇరిగేషన్ పోలీస్ ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన పర్యవేక్షణతో నాణ్యమైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశం**



ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: కట్టుదిట్టమైన పర్యవేక్షణతో నాణ్యమైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో బుధవారం చింతపల్లి నుంచి ముత్తగూడెం వరకు 6 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేడు శంకుస్థాపన చేసిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యతతో, నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేయాలని, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు కూడా పర్యవేక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ముత్తగూడెంకు గత కాలంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లు, లింకు రోడ్ల అభివృద్ధికి కలిపి రూ.16 కోట్ల 70 లక్షలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధితో పాటు పేదల సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం ఉండదని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 2 లక్షల వరకు రుణమాఫీ, రైతులకు ప్రతి ఎకరానికి ప్రతి పంటకు రూ.6 వేల రైతు భరోసా, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూ, అదనంగా పేదలకు మరింత భరోసా కలిగించే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం ఎక్కడా ఆగకుండా కొనసాగుతుందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని మంత్రి తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మించాల్సిన అవసరం ఉందని, త్వరలోనే వీటిని చేపట్టి పూర్తి చేస్తామని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కూడా త్వరలో ప్రారంభ మవుతుందని మంత్రి వెల్లడించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఈ బీటీ రోడ్డు నిర్మాణం ప్రజలకు అత్యంత అవసరమని తెలిపారు. మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం తో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మున్సిపాలిటీగా స్పష్టమైన మార్పు కనిపించాలంటే మంచి రహదారులు కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన 6 కోట్ల 50 లక్షలతో నిర్మించే ఈ రోడ్డు పనులు నాణ్యతతో, సకాలంలో పూర్తి అయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ఈ రహదారి కనీసం 20 సంవత్సరాలకు పైగా ప్రజలకు ఉపయోగ పడేలా నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్&బి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 22, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 23 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## 99.99 శాతం మందికి భవిష్యత్తే లేదు



- అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా యువత నుద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- రష్యాలోని అత్యంత ప్రతిభావంతులైన కొందరు యువతను ఉద్దేశించి రష్యాలోని లోమోనోసోవ్ మాస్కో స్టేట్ యూనివర్సిటీలో ఆయన చేసిన ప్రసంగం ఇపుడు నెట్టింట ఆందోళనకరంగా మారింది.

అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా యువత నుద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యాలోని అత్యంత ప్రతిభావంతులైన కొందరు యువతను ఉద్దేశించి రష్యాలోని మిగతా 2లో

## ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశాం

- ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ పేరుతో ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశామని.. కానీ కొన్ని మీడియా సంస్థలు కవరేజ్ చేయలేదని ట్రంప్ విమర్శించారు. తాజాగా ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్‌పై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ పేరుతో ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశామని.. కానీ కొన్ని మీడియా సంస్థలు కవరేజ్ చేయలేదని ట్రంప్ విమర్శించారు. తాజాగా ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్‌పై మిగతా 2లో

## శాంతి చర్చలకు అమెరికా చర్యలే అడ్డంకి: ఇరాన్

- తమ నౌకను స్వాధీనం చేసుకోవడంపై ఇరాన్ విదేశాంగ మంత్రి ఆగ్రహం



2లో

- తదుపరి విడత చర్చల్లో పాల్గొనడంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని వెల్లడి
- అమెరికా ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తోందని ఇరాన్ విమర్శ
- పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య తొలి విడత చర్చలు

అమెరికా చేపడుతున్న రెచ్చగొట్టే చర్యలు, కాల్పుల విరమణ ఒప్పంద ఉల్లంఘనలు ఇరు దేశాల మధ్య శాంతి చర్చల కొనసాగింపునకు పెను ఆటంకంగా మారాయని ఇరాన్ తీవ్రంగా హెచ్చరించింది.

## కేసీఆర్ విద్యనే రేవంత్ ప్రయోగిస్తున్నారు



- కవితను అప్రూవర్‌గా మార్చండి
- అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు
- సభలో సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడు మాటలే మాట్లాడారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

సభలో సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరూ తుపాకీ రాముడు మాటలే మాట్లాడారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధం వీణావాణి లాంటిందని పైకి వేర్వేరుగా కనిపిస్తున్నా ఈ రెండు పార్టీలు మిగతా 2లో

### జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ

# నాకు తెలుసు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం
- పాపాల భైరవుడు అధికారంలోకి రావాలని జీవన్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం
- 14 సార్లు బీఫామ్ ఇస్తే మోసం చేసి వెళ్లారని ఆగ్రహం
- జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.
- సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు.
- “ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి” అని ఒక పెద్దమనిషి అంటున్నారని, ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలని ప్రశ్నించారు.
- లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు.

**తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త**

**23న క్యాబినెట్ సమావేశం**

**1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా**



జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ తనకు తెలుసని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సభా వేదిక నుంచి ఆయన రైతు భరోసా రెండో విడత నిధులు విడుదల చేశారు .అనంతరం మాట్లాడు తూ, “ప్రజా పాలన పోవాలి, పాపాల భైరవుడు అధికారంలోకి రావాలి” అని ఒక పెద్దమనిషి అంటున్నారని, మిగతా 2లో

## తరుగు పేరుతో రైతులను దోచుకుంటే సహించేది లేదు



- హుజూరాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కౌశిక్ రెడ్డి
- తరుగు పేరుతో రైతులను నష్టపరుస్తున్నారని మండిపాటు
- ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్

వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హుజూరాబాద్ మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మిగతా 2లో

### అందుకోసమే నితీశ్ కుమార్

# సీఎం పోస్టు వదులుకున్నారు

**ట్రంప్ ఆదేశాలతోనే ఇజ్రాయెల్‌కు**

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించడం వల్లే ఇరాన్ యుద్ధానికి ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన చేపట్టారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు.
- ఎప్‌స్టీన్ ఫైళ్లు, అదానీ పుణ్యమా అని ట్రంప్ దూకమంటే దూకేందుకు మోదీ సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారు.



తూత్తుకుడి: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశించడం వల్లే ఇరాన్ యుద్ధానికి ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటన చేపట్టారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎప్‌స్టీన్ ఫైళ్లు, అదానీ పుణ్యమా అని ట్రంప్ దూకమంటే దూకేందుకు మోదీ సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. మిగతా 2లో

## వైష్యమ్యాలు రగల్చొద్దు.. మీ మిత్రపక్షాల్ని కంట్రోల్ చేయండి



- ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు.
- రాష్ట్ర విభజనపై టీడీపీ మిత్రపక్షాల నేతలు చేస్తున్న వరుస ప్రకటనలపై అభ్యంతరం చేసిన పొన్నం.. తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తీస్తున్న ఆ వ్యాఖ్యల్ని సహించబోమన్నారు.


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి మిగతా 2లో

### 75 ఏళ్ల కురువృద్ధులే దిక్కా..

# తెలంగాణ యువత లేరా?

**ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు**

- ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న కల్వకుంట్ల కవిత
- మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- యూత్ రాజకీయాల్లోకి రావాలంటూ జాగృతి అధ్యక్షురాలు పిలుపు
- తన పార్టీలో యువతకు ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని వ్యాఖ్య



జగిత్యాలలో జరిగిన జీవన్ రెడ్డి చేరిక సభపై కవిత సెటైర్లు వేశారు. 75 ఏళ్ల కురువృద్ధులే నవ యువకులని, వారే తెలంగాణకు దిక్కు అని చెబితే.. మరి రాష్ట్రంలోని అసలైన యువత చచ్చిపోయారా?బ్రతికున్నారా? మిగతా 2లో

## బీఆర్ఎస్ చావును కేసీఆర్ కళ్లారా చూడాలి’



- కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్..
- తెలంగాణ బీజేపీ కీలక నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రాజకీయ ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు.
- అటు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఇటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

తెలంగాణ బీజేపీ కీలక నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రాజకీయ ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు. మిగతా 2లో

### కేసీఆర్ స్థాయి.. రేవంత్ స్థాయి ఏంటో

# ప్రజలకు తెలుసు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- జగిత్యాల సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం స్పందించిన తీరును తప్పుబట్టిన ఆయన, రేవంత్ రెడ్డికి కడుపుమంట, అక్కసు తప్ప మరేమీ లేదని విమర్శించారు.
- తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో నుంచి వస్తున్న వార్తలను ఆయన ఖండించారు.
- జగిత్యాల సభలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి అత్యంత హుందాగా మాట్లాడారని హరీష్ రావు పేర్కొన్నారు.
- జగిత్యాల, కాటారం సభలతో ప్రజలకు ఒక విషయం స్పష్టమైంది.
- తెలంగాణ కోసం తపించే కేసీఆర్ ఎవరో, చిల్లర మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి ఎవరో అందరికీ తెలిసిపోయింది అని అన్నారు.
- వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**రహస్యమేమీ లేదు.. ఢిల్లీ పర్యటనలపై కుండబద్దలు కొట్టిన హరీష్ రావు**

**రహస్య భేటీలు రేవంత్‌కే అలవాటు..**

**కాళేశ్వరంపై ఎలా ముందుకెళదాం?**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగిత్యాల సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం స్పందించిన తీరును తప్పుబట్టిన ఆయన, రేవంత్ రెడ్డికి కడుపుమంట, అక్కసు తప్ప మరేమీ లేదని విమర్శించారు.తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో నుంచి వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. జగిత్యాల సభలో కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాల గురించి అత్యంత హుందాగా మాట్లాడారని హరీష్ రావు పేర్కొన్నారు. జగిత్యాల, కాటారం మిగతా 2లో

## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ



- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య
- కేసీఆర్ లేకుంటే ఆయన ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్న మిగతా 2లో

## 99.99 శాతం మందికి భవిష్యత్తే లేదు

లోమోనోసోవ్ మాస్కో స్టేట్ యూనివర్సిటీలో ఆయన చేసిన ప్రసంగం ఇపుడు నెట్టింట ఆందోళనకరంగా మారింది.అయితే భయపడకండి, ఆశాజనకంగా ఉండండి సమస్యల పరిష్కారంలో భాగస్వాములవ్వండి! అంటూ ఒక సవాలును యువత ముందుంచడమే ఆయన వ్యాఖ్యల్లోని అంతరార్థం. ఇంతకీ ఆ ట్విస్ట్ ఏంటి? ఆయన వ్యాఖ్యల అర్థం పరమార్థం ఏంటియూనివర్శిటీలోని మేధావులతో జాక్ మాట్లాడుతూ "ప్రపంచంలోని 99.9శాతం మందికి భవిష్యత్తు లేదు" అన్న వ్యాఖ్యలతో అక్కడున్నవారంతా ఉలిక్కి పడ్డారు. అత్యంత తెలివైన, సమర్థులైన యువత భయానికి, నిరాశకు లొంగిపోతే, ప్రపంచాన్ని రక్షించడానికి ఎవరు ముందుకొస్తారన్న జాక్ వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. "మాస్కో యూనివర్శిటీకి చెందిన మీరు కూడా సమస్యలను పరిష్కరించలేకపోతే, మీరే భయపడితే.. ఇక ప్రపంచంలోని 99.9% మందికి భవిష్యత్తు ఉండదు." అని అన్నారు. వెంటనే వారికి ముందుకు వెళ్లే మార్గాన్ని కూడా చూపించారు.తెలివైన, సమర్థులైన యువతే భయపడి చేతులు ముడుచుకు కూర్చుంటే, ఇక ప్రపంచాన్ని రక్షించే వారెవరూ ఉండరు. అందుకే సమస్యలొస్తాయని భయపడటం మానేసి, వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి అని పిలుపునిచ్చారు.సానుకూలంగా ఉండాలని, భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతూ శక్తిని వృథా చేసుకోవద్దని యువ మేధావులకు సూచించారు. భయపడుతూ ఆలోచిస్తూ కూర్చోకుండా, పని మొదలుపెట్టాలని చెప్పారు. ఆందోళన చెందితే, మకో అవకాశమేదీ ఉండదు. భయం నుండి కార్యాచరణకు మారడమే గొప్ప విజయం అని పేర్కొన్నారు.

## ఇరాన్ అణు కేంద్రాలు ధ్వంసం చేశాం

ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఆపరేషన్ ద్వారా ఇరాన్‌కు చెందిన అణు సంబంధిత కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేశామని ప్రకటించారు. అయితే ఈ వార్తలను కొన్ని మీడియా సంస్థలు తక్కువ చేసి చూపించాయని ధ్వజమెత్తారు. వాటిని తిరిగి నిర్మించడం చాలా కష్టమైన పని.. కానీ ఫేక్ న్యూస్ మీడియా అమెరికా వైమానిక దళ సిబ్బందికి సరైన గుర్తింపు ఇవ్వలేదని మండిపడ్డారు.గతేడాది జూన్ 12న ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. అణు కేంద్రాలే లక్ష్యంగా దాడులు చేసింది. అనంతరం జూన్ 22న అమెరికా వైమానిక దళం, నౌకాదళం కలిసి ఇరాన్‌లోని అణు కేంద్రాలను ధ్వంసం చేశాయి. ఫోర్డో యురేనియం ఎన్‌రిచ్‌మెంట్ ప్లాంట్, నతాంజ్ అణు కేంద్రం, ఇస్ఫహాన్ న్యూక్లియర్ టెక్నాలజీ సెంటర్‌లను లక్ష్యంగా చేసుకుని బంకర్ బస్టర్ బాంబులతో దాడులు నిర్వహించారు. ఈ దాడులు 12 రోజుల యుద్ధంలో కీలక ఘట్టంగా నిలిచాయి. జూన్ 24న కాల్పుల విరమణతో యుద్ధం ముగిసింది.తాజాగా ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడి చేశాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ సహా కీలక నేతలందరినీ హతమార్చాయి. ప్రతీకారంగా ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై దాడులు చేసింది. దాదాపు 40 రోజుల యుద్ధం తర్వాత రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. ఈ గడువు రేపటితో ముగుస్తోంది. అయితే ఇప్పటి వరకు రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరగలేదు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.తొలి విడత చర్చలు ఇస్లామాబాద్ వేదికగా 21 గంటల పాటు జరిగాయి. కానీ చర్చలు ఫలించలేదు. అయితే రెండో దఫా చర్చలు ఈరోజు జరగాల్సి ఉండగా ఇరాన్ ఇంకా అధికారికంగా స్పందించలేదు. అయితే సోమవారం రాత్రి ఇరాన్ సుప్రీం లీడర్ మోజ్తాబా చర్చలకు వెళ్లాలని ఇరాన్ బృందానికి సూచించినట్లుగా వార్తలు వస్తున్నాయి. కానీ క్లారిటీ లేదు. దీంతో చర్చలు జరుగుతాయా? లేదా ? అన్నది సందిగ్ధం నెలకొంది. లేదంటే మరోసారి పశ్చిమాసియాలో యుద్ధం మొదలయ్యేటట్టు కనిపిస్తోంది.

## శాంతి చర్చలకు అమెరికా చర్యలే అడ్డంకి: ఇరాన్

అమెరికా తన వైఖరిని మార్చుకోకపోతే చర్చల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేసింది.ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి ఈ మేరకు పాకిస్థాన్, రష్యా విదేశాంగ మంత్రులతో వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. ఇరాన్‌కు చెందిన 'టౌస్కా' అనే కంటైనర్ నౌకను, దాని సిబ్బందిని అమెరికా అదుపులోకి తీసుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వాషింగ్టన్ నుంచి వైరుధ్యపూరిత ప్రకటనలు, బెదిరింపులు వస్తున్నాయని ఆరోపించారు.40 రోజుల భీకర పోరు తర్వాత ఏప్రిల్ 8న ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఏప్రిల్ 11, 12 తేదీల్లో ఇస్లామాబాద్‌లో తొలి విడత చర్చలు జరిగాయి. అయితే, అమెరికా తీరు కారణంగా తదుపరి విడత చర్చల్లో పాల్గొనడంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బకాయి తెలిపారు. అమెరికా ఒకవైపు దౌత్యం అంటున్నప్పటికీ, మరోవైపు ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు.ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీతో పాటు పలువురు సీనియర్ కమాండర్లు, పౌరులు మరణించారు. దీనికి ప్రతిగా ఇరాన్.. ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసిన విషయం తెలిసిందే.

## కేసీఆర్ విద్యనే రేవంత్ ప్రయోగిస్తున్నారు

ఒక్కటేనన్నారు. కేసీఆర్, రేవంత్ ఒకరినొకరు కాపాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ నాంపల్లిలోని బీజేపీ స్టేట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. గతంలో ప్రధాని మోడీ తెలంగాణ వస్తే బీఆర్ఎస్ ఫుల్ పేజీ యాడ్స్ ఇచ్చి బీజేపీ వార్తలు రాకుండా చేశారు. ఇప్పుడు అదే విద్యను రేవంత్ రెడ్డి ప్రయోగిస్తున్నారని ఇద్దరూ ఒకేరోజు సభలు పెట్టి చెరో సగం పేజీ వార్తలు వచ్చేలాగా డ్రామాలు చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఒక నివేదిక మీద కాకుండా కాళేశ్వరం అనుమతుల నుంచి ఇప్పటి వరకు అన్నింటిపై సీబీఐకి అప్పగించి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డిని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన కంపెనీ మేనేజ్ చేస్తున్నదని, ఈ కంపెనీకే మూసీ పనులు కూడా అప్పగిస్తున్నారని ఆరోపించారు.జగిత్యాల నుంచే తమ జైత్రయాత్ర ప్రారంభం కాబోతోందన్న బీఆర్ఎస్ వ్యాఖ్యలకు రఘునందన్ కౌంటర్ ఇచ్చారు. గతంలో జగిత్యాల జైత్రయాత్ర చేసిన నక్సలైట్లు ఆపై మావోయిస్టులుగా మారి ఇప్పుడు కనుమరుగైపోయారని టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్?గా మారిందని జలదృశ్యం నుంచి ఆ పార్టీ అదృశ్యం అవుతున్నదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో అవినీతి జరిగిందని కేసీఆర్ బిడ్డ స్వయంగా చెప్పిందని కవితని అప్రూవర్‌గా మార్చి వాళ్ళను అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

## తరుగు పేరుతో రైతులను దోచుకుంటే సహించేది లేదు

మండిపడ్డారు. ముఖ్యంగా 'తరుగు' పేరుతో క్వింటాల్‌కు కిలోల చొప్పున కోతలు విధిస్తూ రైతులను నష్టపరుస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. "రైతు కన్నీరు పెడితే రాజ్యం బాగుండదు" అని వ్యాఖ్యానించిన ఆయన, ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలు, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, విక్రయించిన ధాన్యానికి నగదు సకాలంలో రైతుల ఖాతాల్లో జమ కావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ చావును కేసీఆర్ కళ్లారా చూడాలి'

అటు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఇటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ముఖ్యంగా రైతుల ఇబ్బందులు, కేసీఆర్ కుటుంబంపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అర్వింద్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల్లో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని, రైతుల గోడును పట్టించుకునే వారే కరువయ్యారని మండిపడ్డారు. ఈ సందర్భంగా పసుపు రైతులకు ఎంపీ అర్వింద్ కీలక హామీ ఇచ్చారు. తాను రాజకీయాల నుంచి తప్పుకునే లోపు పసుపు పంటకు క్వింటాల్‌కు రూ.30 వేల మద్దతు ధర కల్పించి తీరుతాను అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.జగిత్యాల సభలో కేసీఆర్ పచ్చి అబద్ధాలు ఆడారని అర్వింద్ విమర్శించారు. కేసీఆర్ ఆరోగ్యంపై స్పందిస్తూ.. కేసీఆర్ చావును మేము కోరుకోవడం లేదు. ఆయన ఆరోగ్యంగా ఉండాలి. కానీ, ఆయన తన కళ్ళతో బీఆర్ఎస్ పార్టీ అంతం కావడం చూడాలని నేను కోరుకుంటున్నాను. అది త్వరలోనే జరుగుతుందని నమ్ముతున్నాను అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను కేటీఆర్, కవితలే ఎక్కువగా హింసిస్తున్నారని అర్వింద్ ఆరోపించారు. కవిత, కేటీఆర్‌లకు ఫ్లైట్ టికెట్ ఇచ్చి పంపిస్తే కేసీఆర్ దరిద్రంతో పాటు తెలంగాణ దరిద్రం కూడా వదులుతుంది అంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా మారిపోయారని నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన మొదటి నుంచి సీమాంధ్ర నాయకుల చేతిలో కీలుబొమ్మగానే ఉంటున్నారని అన్నారు. 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో, వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చేయాలనే ఉద్దేశంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని విమర్శించారు. ఆయన ఆంధ్రా తొత్తులా మారి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మేం పాలన మార్పు కోరుకున్నాం తప్ప, భౌతికంగా రేవంత్ రెడ్డి కీడును తాము కోరుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేసీఆర్ పుణ్యమే అన్నారు. కేసీఆర్ ఉద్యమించకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. అలాంటి ఉద్యమనాయకుడిని పట్టుకుని ఉరితీస్తానని అంటావా అని ప్రశ్నించారు.జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సమయంలోనే రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డ పర్యటనను పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, కానీ రేవంత్ రెడ్డి తానే ఎప్పటికీ ముఖ్యమంత్రిగా ఉంటానని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అన్నీ గమనిస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీజేపీలో చేరారని... ఎన్డీఏకు, రేవంత్ రెడ్డికి మధ్య చంద్రబాబు వారధిగా ఉన్నారని అన్నారు. తనను చంద్రబాబు కాపాడుతారని ఆయన భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడంలేదని అన్నారు.

## జీవన్ రెడ్డి చరిత్ర, ఆయన వెనుక ఉన్న మచ్చలన్నీ నాకు తెలుసు

ఫామ్ హౌస్‌లో పడుకునే పాపాల భైరవుడు మళ్లీ ఎందుకు రావాలని ప్రశ్నించారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెండా మోస్తే అధికారంలోకి వచ్చామని, మరి పాపాల భైరవుడు అధికారంలోకి ఎందుకు రావాలో పార్టీ మారుతున్న పెద్ద మనిషి చెప్పాలని అన్నారు.నాలుగు దశాబ్దాలకు పైగా పార్టీలో ఉండి, తన కుటుంబానికి ఎన్నో పదవులు తీసుకున్నారని జీవన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14సార్లు బీఫామ్ ఇస్తే ఇప్పుడు మోసం చేసి వెళ్లిపోయారని విమర్శించారు. ఓడిపోయినప్పటికీ ఎన్నోసార్లు పదవులు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఆయనను గౌరవించిందని అన్నారు. ఏడాది పాటు పదవి లేకపోయేసరికి జీవన్ రెడ్డి కార్యకర్తల గుండెలమీద తన్ని శత్రువు పంచన చేరారని మండిపడ్డారు.ఈ ప్రజాప్రభుత్వం పోవాలని జీవన్ రెడ్డి ఎందుకు పిలుపునిస్తున్నారో చెప్పాలని నిలదీశారు. ఒక వ్యక్తికి పదవి రాకుంటే ప్రభుత్వం పోవాలా అని మండిపడ్డారు. నేరెళ్లలో ఇసుక లారీలతో తొక్కించినందుకు, వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయాన్ని కూల్చినందుకు, కుటుంబంలో అందరూ ఫామ్ హౌస్ కట్టుకున్నందుకు, పేదలు కట్టుకోవడానికి ఉపయోగపడని బతుకమ్మ చీరలు పంచినందుకు పాపాల భైరవుడు మళ్లీ అధికారంలోకి రావాలా అని నిలదీశారు."కేసీఆర్, నీకు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటాను. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో, నేనో తేల్చుకుందాం" అని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ పోతున్నామని అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికీ రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ప్రభుత్వోద్యోగుల బదిలీలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలో మే ఒకటో తేదీ నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీకి అనుమతి ఇచ్చింది. ఒకేచోట మూడేళ్లు దాటిన వారు బదిలీ కావడానికి అనుమతిని మంజూరు చేసింది. కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియపై సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ఫైల్‌పై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు వెల్లడించింది. ఇక, 2024లో చివరిసారిగా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు జరిగాయి.

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 23న జరగనుంది. సచివాలయంలోని ఆరో అంతస్తులో గల క్యాబినెట్ మీటింగ్ హాల్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం ప్రారంభం కానుంది. సమావేశానికి అవసరమైన సమాచారంతో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సోమవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 99 రోజుల 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం కొనసాగుతోంది. జూన్ 12న ముగియనున్న ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం పలు నిర్ణయాలను ప్రకటించనుంది.

క్యాబినెట్ భేటీలో చర్చించనున్న అంశాలు..

జూన్ 2న 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'ను ప్రారంభించే అవకాశాలున్నాయి. ఈసారి బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టింది. దీనికి రూ.4 వేల కోట్లను కూడా కేటాయించింది. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలని నిర్ణయించింది. ఈ పథకం ప్రారంభ సాధ్యాసాధ్యాలను క్యాబినెట్‌లో పరిశీలించనున్నారు.మే నెలలో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల తుది జాబితాను ఖరారు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై చర్చించే అవకాశాలున్నాయి.గవర్నర్ కోటా కింద ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించిన కోదండరాం, అజారుద్దీన్‌లపై గవర్నర్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సీఎం రేవంత్‌రెడ్డి.. గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాను కలిసి ప్రతిపాదనలను ఆమోదించాలని కోరారు. ఈ అంశం చర్చకు రావొచ్చు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న అంశం కూడా క్యాబినెట్‌లో చర్చకు వచ్చే అవకాశముంది. ఇప్పటికే ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఈ నెల 22 నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, పీఆర్సీ, డీఏలను ప్రకటించడం వంటి అంశాలను జేఏసీ లేవనెత్తుతోంది. ఈ సమస్యలపై క్యాబినెట్ చర్చించవచ్చని సమాచారం.ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి కొంత ఇబ్బందికరంగా మారాయి. పీఆర్సీ నివేదికను తెప్పించుకుని, ఫిట్‌మెంట్‌ను ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలంటూ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపట్టాయి. ఇప్పటికే ప్రభుత్వం ఉద్యోగుల బిల్లుల క్లియరెన్స్‌కు ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తోంది. అయినా.. రిటైర్ అయిన ఉద్యోగులకు పూర్తి స్థాయి ప్రయోజనాలు అందడం లేదని సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఉద్యోగుల సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో చర్చ జరుగుతుందని సంఘాల నేతలు చెబుతున్నారు.యాసంగి ధాన్యం సేకరణపై క్యాబినెట్ దృష్టి సారించనుంది. ధాన్యం, మొక్కజొన్నల సేకరణ ఎంత జరిగింది, ఇంకా రైతుల వద్ద ఎంత మేర ఉందన్న వివరాలను క్యాబినెట్ ఆరా తీయనుంది.వడగళ్ల వానతో జరిగిన పంట నష్టాలపై క్యాబినెట్ చర్చించనుంది. నిజామాబాద్ వంటి జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి చేతికొచ్చిన వరి ధాన్యాన్ని రైతులు నష్టపోయారు. కళ్లాలు, రహదారులపై ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది.రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన కుల సర్వే వివరాలను ప్రభుత్వం బయటపెట్టింది. కులాలవారీగా జనాభా, ఆయా కులాల చేతుల్లో ఉన్న భూమి, పేదరికం వంటి వివరాలను బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌పై క్యాబినెట్ చర్చించనుందిమెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టును ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవడం, నిధుల చెల్లింపు అంశంతోపాటు కొత్తగా తీసుకురానున్న రోహిత్ వేముల వివక్ష నిరోధక చట్టంపై చర్చించే అవకాశాలున్నాయి.

కేంద్రం సహకరిస్తున్నా డీఎంకే దానిని వినియోగించుకోవటం లేదు. తమిళనాడుకు అప్పులు పెరిగాయి... యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు. డీఎంకే హయాంలో నేరాల రేటు బాగా పెరిగిపోయింది. తమిళ ప్రజల మధ్య విభేదాలు, విద్వేషాలను తీసుకువచ్చారు. తమిళనాడుకు కేంద్రం లక్షల కోట్ల రూపాయలను అందించింది. సాగర్ మాల కింద రూ.93 వేల కోట్లను వ్యయం చేశారు.

## కేసీఆర్ స్థాయి.. రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసు

సభలతో ప్రజలకు ఒక విషయం స్పష్టమైంది. తెలంగాణ కోసం తపించే కేసీఆర్ ఎవరో, చిల్లర మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డి ఎవరో అందరికీ తెలిసిపోయింది అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తన ఢిల్లీ పర్యటనపై సీఎంవో ఇచ్చిన లీకులను హరీష్ రావు కొట్టిపారేశారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి రహస్యం లేదు. ఫిరాయింపుల కేసుపై న్యాయ నిపుణులతో చర్చించేందుకే ఢిల్లీకి వచ్చాను. అందరి కళ్లముందే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి విమానం ఎక్కాను తప్ప దొంగచాటుగా వెళ్లలేదు అని స్పష్టం చేశారు. రేపు సుప్రీంకోర్టులో 'ఓటుకు నోటు' కేసు విచారణ ఉందని, అందులో బీఆర్ఎస్ ఇంప్లీడ్ అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.రేవంత్ రెడ్డిపై ఎదురుదాడి చేస్తూ.. "రహస్య భేటీలు చేయడం నాకు అలవాటు లేదు. రాత్రి రాహుల్ గాంధీని కలిసి, ఉదయం కేంద్ర మంత్రులను, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలను కలవడం రేవంత్ రెడ్డికే వెన్నతో పెట్టిన విద్య" అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. పనిలేని వారే తన పర్యటనలపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.జగిత్యాలలో బీఆర్ఎస్ సభ సమయానికి కాంగ్రెస్ సభ పెట్టుకుందని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుంది కాంగ్రెస్ తీరు అంటూ విమర్శించారు. కేసీఆర్ స్థాయి.. రేవంత్ స్థాయి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారన్నారు. జగిత్యాల సభలో కేసీఆర్ హుందాగా మాట్లాడారని తెలిపారు. నిన్నటి సభలో రేవంత్ పేరును కేసీఆర్ లేవనెత్తారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రేవంత్ హుందాగా మాట్లాడితే డిపాజిట్లయినా దక్కుతాయని మాజీ మంత్రి హితవుపలికారు. మిగిలిన రెండున్నరేళ్లయినా మంచి పాలన అందించాలని సూచించారు. 'నేను ఢిల్లీ వెళ్తే సీఎంవో నుంచి లీకులు ఇచ్చారు. విషయం లేనివారే ఇలాంటి ప్రచారాలు చేస్తారు. నా ఢిల్లీ పర్యటనలో ఎలాంటి దాపరికం లేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచే ఢిల్లీకి వెళ్లా. ఫిరాయింపుల కేసుపై చర్చించేందుకే ఢిల్లీ వెళ్లాం' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కుట్రలను ఎదుర్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్ రావు వెల్లడించారు.కాళేశ్వరంపై ఎలా ముందుకు వెళదాం? ఎమ్మెల్యేల ఫిరాయింపుపై ఏం చేద్దాం? అనే అంశాలపై సుప్రీంకోర్టు న్యాయ నిపుణులతో మాజీ మంత్రి హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సుదీర్ఘంగా చర్చించింది. కాళేశ్వరం కమిషన్‌పై ఈ నెల 22న హైకోర్టు తుదితీర్పు రానున్న నేపథ్యంలో హరీశ్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం ఢిల్లీకి వచ్చారు. తొలుత సుప్రీంకోర్టు న్యాయవాది, ఏవోఆర్ మోహిత్ రావుతో గంటపాటు భేటీ అయ్యారు. అనంతరం సుప్రీం సీనియర్ న్యాయవాది శేషాద్రి నాయుడుతోనూ ముగ్గురు నేతలు సమావేశమయ్యారు. తర్వాత మరో సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరంతో వివిధ అంశాలపై మంతనాలు జరిపారు. కోర్టు తీర్పు బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా వస్తే, తదుపరి అడుగు ఎటు వేయాలన్నదే ఈ భేటీలో ప్రధాన అజెండాగా మారింది. తీర్పులోని లోపాలను ఏ విధంగా సవాల్ చేయాలి? న్యాయపోరాటాన్ని ఏ ప్రాతిపదికన ముందుకు తీసుకెళ్లాలి? అనే అంశాలపై మేధోమథనం సాగింది. సుప్రీంకోర్టులో గతంలో వెలువడిన తీర్పులు, రాజ్యాంగబద్ధమైన నిబంధనలను ఉటంకిస్తూ ఏయే అంశాలపై గట్టిగా వాదించవచ్చుననేది చర్చించారు. హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఎంత వేగంగా స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్-ఎల్‌పీ) దాఖలు చేయాలి? అందుకు పత్రాలను ఎలా సిద్ధం చేసుకోవాలి? అనే దానిపై న్యాయ నిపుణులు దిశానిర్దేశం చేశారు. తీర్పు పార్టీకి అనుకూలంగా వస్తే రాష్ట్ర ప్రభుత్వం తన వంతు ప్రయత్నాలు చేసే అవకాశం ఉందనే అంశంపైనా కీలకంగా చర్చ జరిగింది. ప్రభుత్వం సుప్రీంకోర్టులో 'కెవియట్' దాఖలు చేస్తే, తమ వాదన వినకుండా స్టే ఇవ్వకూడదని కోరేందుకు సిద్ధమవుతోంది.ఇక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల అంశంపైనా సుప్రీం న్యాయ నిపుణుల తో బీఆర్ఎస్ బృందం చర్చించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అనుకూలంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవడాన్ని ఇటీవలే హైకోర్టులో బీఆర్ఎస్ సవాల్ చేసింది. ఏప్రిల్ 16న విచారించిన హైకోర్టు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. మే 6లోగా కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యం లో ఎమ్మెల్యేలు ఏఏ అంశాలతో కౌంటర్ దాఖలు చేసే అవకాశం ఉంది? కోర్టులో ఎటువంటి వాదనలు వినిపించాలి? అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## అందుకోసమే నితీశ్ కుమార్ సీఎం పోస్టు వదులుకున్నారు

రాహుల్ సోమవారం తూత్తుకుడిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగించారు. ప్రధాని మోదీ తాను ఫోన్ చేస్తే సర్..అంటూ సంబోధిస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిరంగంగా ప్రకటించారని రాహుల్ పేర్కొన్నారు. ట్రంప్‌ను తాను సర్ అని సంబోధిస్తాను కాబట్టి, తమిళనాడు సీఎం కూడా తనను సర్ అంటూ గౌరవించాలని మోదీ అనుకుంటున్నారని రాహుల్ పేర్కొన్నారు. సీఎం స్టాలిన్ అలా అనకపోవడం మోదీకి నచ్చడం లేదన్నారు. అందుకే, సర్..అంటూ గౌరవించే అన్నాడీఎంకే నేతను తమిళనాడు సీఎంగా కూర్చోబెట్టాలని, రాష్ట్రాన్ని పూర్తిగా చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని ప్రయతి?నస్తున్నారని ఆరోపించారు. అలా తమిళనాడు ప్రజలు ఎన్నటికీ జరగనివ్వరని విశ్వాసం వ్యక్తం చేశారు. బిహార్ మోడల్‌ను తమిళనాడులోనూ అమలు చేయాలని బీజేపీ ప్రయతి?నస్తోందని రాహుల్ ఆరోపించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు తమిళ వ్యతిరేక సంస్థలని మండిపడ్డారు.రెండు దశాబ్దాల పాటు బిహార్ రాజకీయాలను శాసించిన నితీశ్ కుమార్ ఇటీవల అనూహ్యంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకోవడం యావత్ దేశ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.తాను సీఎం పోస్టు వదులుకోవడమే కాకుండా ఆ కుర్చీలోకి తన పార్టీకి చెందిన నేతలను కాదని బీజేపీ నేతకు అవకాశం ఇవ్వడం వెనుక నితీశ్ కుమార్ వ్యూహం ఏంటనేది అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ తీరుపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇవాళ తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా తూత్తుకుడిలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. గతంలో నితీశ్ కుమార్ చేసిన పనుల వల్లే బీజేపీ ఆయనను సులభంగా నియంత్రించగలుగుతోందని ధ్వజమెత్తారు. నితీశ్ కుమార్ పేరును నేరుగా ప్రస్తావించకుండానే రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. బిహార్‌లో ఏం జరిగిందో చూడండి. అక్కడి ముఖ్యమంత్రిని తొలగించి, బీజేపీ వ్యక్తిని అక్కడ కూర్చోబెట్టారు. ఇది ఎందుకు జరిగింది? ఎందుకంటే బిహార్ ముఖ్యమంత్రి రాజీపడ్డారు.అందుకే ఆయన ఏమీ మాట్లాడకుండా నిశ్శబ్దంగా రాజ్యసభకు వెళ్లిపోయారు అని రాహుల్ ఎద్దేవా చేశారు.

తమిళనాడులో సాగనివ్వం:

నితీశ్ కుమార్ ను ఎలా నియంత్రించారో అదే రకంగా తమిళనాడులో కూడా బీజేపీ చేయాలని చూస్తోందని రాహుల్ ఆరోపించారు. తమకు పూర్తిగా లొంగి ఉండే ప్రభుత్వం, తాము చెప్పినట్టు వినే ముఖ్యమంత్రి వారికి కావాలని కానీ మేము దాన్ని ఎప్పటికీ జరగనివ్వమన్నారు.ఆత్మగౌరవం దెబ్బ తీసే చర్య అన్న ఆయన, కూటమి నాయకుల దొంగ చేష్టలు, రోత పనులను చివరకు ప్రజలు కూడా ఏవగించుకుంటున్నారని నెల్లూరు జిల్లా కావలిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చెప్పారు.

## 75 ఏళ్ల కురువృద్ధులే దిక్కా.. తెలంగాణ యువత లేరా?

వారి భవిష్యత్తు ఏంటి?" అంటూ ఆమె ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ఆమె.. వయసు మళ్లిన నేతలే యువతకు ప్రతినిధులుగా చలామణి అవ్వాలని చూడటం హాస్యాస్పదమని, ఇది యువత ఆకాంక్షలను వెక్కిరించడమేనని ఆమె మండిపడ్డారు.పరోక్షంగా తన తండ్రి కేసీఆర్ రాజకీయ రిటైర్మెంట్ తీసుకోవాలనే అర్థం వచ్చేలా ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. బీఆర్ఎస్ పార్టీపై కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీలో మహిళలకు ఏమాత్రం గౌరవం లేదని, కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే పార్టీ నడుస్తోందని ఆరోపించారు. ఓటమికి కార్యకర్తలను, ప్రజలను నిందించడం కేసీఆర్‌కు తగదని హితవు పలికారు. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించి, కేవలం తన చుట్టూ ఉన్న కొందరు స్వార్థపరుల మాటలకే ప్రాధాన్యత ఇస్తుండటం వల్లే పార్టీ ఈ స్థితికి చేరుకుందని ఆమె విశ్లేషించారు.రేవంత్ పైనా విరుచుకుపడ్డారు. గుంట నక్క ఢిల్లీలో ఆర్.ఎస్.ఎస్ పెద్దలను కలవడానికి వెళ్లారని రేవంత్ రెడ్డి అంటున్నారని..కానీ సీఎం రేవంత్ రెడ్డి గుంట నక్కతో డీల్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పులను ప్రభావితం చేసే విధంగా సీఎం మాట్లాడుతున్నారని.. తెలంగాణలో ప్రతిపక్షం లేకుండా చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరని ప్రశ్నించారు. వచ్చే పదేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డి ఎలా ఉంటారని..తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి డిసైడ్ చేయాలి కదా... అని ప్రశ్నించారు. రెండు పార్టీలు బల ప్రదర్శన చేస్తున్నాయి..ప్రజల సెంట్రిక్ గా రాజకీయాలు రావాలన్నారు. ఆడబిడ్డగా కొత్త తరహా రాజకీయాలతో మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా నిలిచేందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రస్థానానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా కొత్త రాజకీయ పార్టీని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. తన కొత్త పార్టీలో యువతకు, తెలంగాణ ఉద్యమకారులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై, ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగిత్యాలలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ సభలో సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. ఈ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 75 ఏళ్ల కురువృద్ధుడిని పార్టీలో చేర్చుకుని, ఆయనకు 25 ఏళ్లు తగ్గిపోయాయని, నవ యువకుడిగా అద్భుతాలు చేస్తారని కేసీఆర్ పొగడటం హాస్యాస్పదమన్నారు.

## వైష్యమ్యాలు రగల్చొద్దు.. మీ మిత్రపక్షాల్ని కంట్రోల్ చేయండి

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర విభజనపై టీడీపీ మిత్రపక్షాల నేతలు చేస్తున్న వరుస ప్రకటనలపై అభ్యంతరం చేసిన పొన్నం.. తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బ తీస్తున్న ఆ వ్యాఖ్యల్ని సహించబోమన్నారు. "ఆంధ్రా- తెలంగాణ విభజనను భారత్ - పాకిస్థాన్ విభజనతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఏర్పాటుపై విషం చిమ్మేలా ఉన్నాయి. ఆ వ్యాఖ్యల్ని లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా స్పీకర్‌కు లేఖ రాయండి" పొన్నం చంద్రబాబును డిమాండ్ చేశారు. "రాష్ట్ర విభజనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, త్యాగాలు గొప్పవి. రాజ్యాంగబద్ధంగానే రాష్ట్ర విభజన జరిగింది. తెలంగాణ ఏపీ ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉన్నారు. కానీ, బీజేపీ, జనసేన నేతల వ్యాఖ్యలు వైషమ్యాలకు దారి తీస్తున్నాయి. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందన్న జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి. అలాగే.. ప్రధాని మోదీ గతంలో చేసిన 'తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు' అనే వ్యాఖ్యలు అనుచితం. తెలుగు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రగల్చడం ఎవరికీ మంచిది కాదు. అలాంటి మాటలు మానుకోవాలి. మీ మిత్రపక్షాల పార్టీల నేతల్ని నియంత్రించండి. రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి ఉండాలి. వివాదాస్పద వ్యాఖ్యలకు ముగింపు పలకాలి. తెలంగాణ వారంతా ఐక్యంగా ముందుకు సాగాలి" అని పొన్నం ఆ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి కార్మికుల సమస్యలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు.ఉద్యోగులుగా మీరు.. ప్రభుత్వంగా తాము కలిసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎలాంటి భేషజాలకు పోకుండా అధికారుల కమిటీకి ఉద్యోగుల సమస్యలు విన్నవించాలని సూచించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.మరోవైపు.. టీజీఎస్ ఆర్టీసీకి సంబంధించిన సమస్యలను పరిశీలించడానికి అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీఓఎంఎస్ నంబర్ 66ను విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) ఉద్యోగుల నుంచి, వారి సేవా నిబంధనలు, సంబంధిత విషయాలపై పలు సమస్యలను లేవనెత్తుతూ ప్రభుత్వానికి వినతులు అందుతున్నాయి. ఈ వినతులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, టీజీఎస్ ఆర్టీసీ ఉద్యోగులు లేవనెత్తిన సమస్యలను పరిశీలించి, తగిన సిఫార్సులను సూచించడానికి ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది.

## ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపును రహదారి భద్రత ప్రమాణాలు

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 22:బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రారెడ్డి కలెక్టరేట్ మినీ హాల్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ డి ఆర్ ఎస్ సి సమావేశాన్ని నిర్వహించి, కమిటీ సభ్యులందరితో కలిసి రహదారి ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో సంబంధిత శాఖలు చేపడుతున్న రహదారి భద్రతా చర్యలు యంత్రాంగంపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో శాఖాధికారులు లేవనెత్తిన వివిధ అంశాలు మరియు సూచనలపై చర్చ జరిగింది ఈ వివరాలన్నింటినీ ఆర్&బి శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్లు ఈ ఈ ఎస్ నమోదు చేసుకున్నారు.

## తూంకుంటలో ఎస్ కె ఎమ్ బార్ అండ్ కిచెన్ ప్రారంభం



శామీర్‌పేట్, ఏప్రిల్ 22:మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, తూంకుంటలో నూతనంగా ఎం. సూర్యప్రకాశ్ రెడ్డి, యస్. ప్రవీణ్ రెడ్డి, జి. భరత్ రెడ్డి, యస్. రాజశేఖర్ రెడ్డి, డి. వంశీధర్ రెడ్డి, జి. శ్రీకర్ గౌడ్ లు ఏర్పాటు చేసిన ఎస్ కె ఎమ్ బార్ అండ్ కిచెన్ను రాష్ట్ర సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి వైపు ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. ఇలాంటి వ్యాపారాల ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకుడు నక్క సందీప్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గూడూరు మోహన్ రెడ్డి, రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, మన్నే బిక్షపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.22ఎస్ ఎమ్ పి టి 1తుంకుంట లో ఎస్ కె ఎమ్ బార్ అండ్ కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమములో నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు

## ప్రభుత్వమే సమ్మెకు నెట్టింది: ఆర్టీసీ జేఏసీ ఆగ్రహం

32 డిమాండ్లపై స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్త సమ్మె




శామీర్ పేట, ఏప్రిల్ 22:తెలంగాణ ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు సమ్మె బాట పట్టారు. తమ న్యాయమైన సమస్యలపై 32 డిమాండ్లతో గత మార్చి 13న సమ్మె విరమించినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో మళ్లీ సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని జేఏసీ నేతలు తెలిపారు. ఈ సందర్భంగా హకింపేట బస్ డిపో లో 96బస్సు లు సమ్మె నేపథ్యంలో ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. ఈ సందర్భంగాఆర్ టి సి జేఏసీ నాయకులు మాట్లాడుతూ "ప్రభుత్వమే మమ్మల్ని సమ్మెలోకి నెట్టింది" అంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది మేలో సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు సమస్యలు రెండు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, దేశ పరిస్థితులను చూపిస్తూ సమ్మె నిలిపివేయాలని కోరినప్పటికీ ఇప్పటివరకు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్సీలు, 2017, 2021, 2025 పే స్కేల్‌లు, ఎరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రకటించిన హామీ నెరవేర్చాలని, కొత్త బస్సుల కొనుగోలు పేరుతో సంస్థను బలహీనపరుస్తున్నారని జేఏసీ మండిపడింది. సరిపడని సిబ్బందితో పనులు నెట్టుకొస్తూ, డ్రైవర్లు, మెకానిక్‌లను ఇతర జోన్లకు బదిలీ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జీతాలు పెరగక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ జోన్‌ను ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆరోపిస్తూ, దీన్ని తిప్పికొట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు ఏకమై సమ్మెను విజయవంతం చేస్తున్నారని జేఏసీ వెల్లడించింది. గతంలో తమ సమస్యలపై మద్దతుగా నిలిచిన నాయకత్వం, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని, హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని జేఏసీ డిమాండ్ చేసింది.22ఎస్ ఎమ్ పి టి 2 హకింపేట్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల సమ్మె

## ఆర్టీసీ సమ్మెకు బీజేపీ నేత హైమారెడ్డి మద్దతు




శామీర్‌పేట్, ఏప్రిల్ 22:శామీర్ పేట డివిజన్ పరిధిలోని హకీంపేట్ బస్ డిపో వద్ద కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీజేపీ రాష్ట్ర నాయకురాలు ఎన్. హైమారెడ్డి సంఘీభావం తెలిపారు. "మీ సమస్యమా పరిష్కారం" కార్యక్రమంలో భాగంగా సమ్మెలో పాల్గొని కార్మికులకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. 22ఎస్ ఎమ్ పి టి 3 అకింపేట్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ ఐమారెడ్డి .

## మల్కాజ్గిరి అభివృద్ధి పథంలో మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ప్రశంసనీయం

: చామకూర మల్లారెడ్డి



నేరెడ్ మెట్ , ఏప్రిల్ 22:మల్కాజ్గిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ప్రశంసనీయం అని మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్ల రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో గత రెండున్నర సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా ప్రతిబింబిస్తూ రూపొందించిన కరదీపిక ను ఘనంగా మాజీ మంత్రి మేడ్చెల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మిదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఏ.కే. ముర్గేష్ మరియు న్యాయవాది ఆర్. మణిరత్నం ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. కాలనీల అభివృద్ధి, రహదారుల విస్తరణ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా విస్తరణ, పేదల సంక్షేమానికి సంబంధించిన పలు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని కొనియాడారు. ప్రజలతో నిత్యం మమేకమై వారి అవసరాలను తెలుసుకొని వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. కరదీపికలో మల్కాజ్గిరి నియోజకవర్గంలో చేపట్టిన ప్రధాన అభివృద్ధి పనులు, పరిష్కరించిన సమస్యలు, కొనసాగుతున్న ప్రాజెక్టులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు వివరంగా పొందుపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇది ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా, ప్రజాప్రతినిధుల పనితీరుకు అద్దం పట్టే పత్రంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న మల్కాజ్గిరి నియోజకవర్గం, మరింత పురోగతిని సాధించాలని అయన కోరారు.


## డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నమాచార్య జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ :బుధవారం రోజు శ్రీ శంకరాచార్య జయంతి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమంను మియాపూర్ డివిజన్ హేమదుర్గా హైట్స్ నుంచి ప్రారంభమై భజనలు , కీర్తనలతో మియాపూర్ విలేజ్ మీదగా ఎస్ ఆర్ ఎస్టేట్స్ లోని శ్రీ సీతారామాంజనేయ ఆలయం వద్దకి చేరి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ భక్తులకు దారి పొడవున తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇట్టి ధార్మిక కార్యక్రమంలో పలు కాలనీలకి చెందిన భక్తులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో రగిలిన వంగపహాడ్ ఇరువర్గాల మధ్య దాడులు

-ఓ వర్గం ఇంట్లో లేని సమయం చూసి మరో వర్గం ఇంటిపై దాడి...



-పలువురికి గాయాలు

వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 22 నేటి శుభోదయ: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో పాత కక్షలు మరోసారి రాజుకున్నాయి. రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానలా మారి తీవ్ర ఘర్షణకు దారితీసింది. వివరాల్లోకి వెళితే హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన ముసుకు రాజేంద్రప్రసాద్ కుటుంబంపై ప్రత్యర్థి వర్గీయులు కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో రాజేంద్రప్రసాద్‌తో పాటు, ఆయనకు అడ్డువచ్చిన మహిళలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి.దాడి చేసిన వారు అంతటితో ఆగకుండా ఇళ్లపై రాళు రువ్వడమే కాకుండా, అక్కడ ఉన్న వాహనాలను కూడా ధ్వంసం చేశారు. ఈ ఘటనతో వంగపహాడ్ గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.ప్రస్తుతం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు

## రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

యాచారం మండల అధికారి ఏవో రవినాథ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 22:యాచారం మండలం రైతు సోదరులంతా తప్పక రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, తద్వారా రిజిస్ట్రేషన్ ఐడి నంబరు పొందాలని రైతులకు మనవి.రైతు రిజిస్ట్రేషన్ ఎందుకు రైతు బీమా, సబ్సిడీలు మరియు ఇతర పథకాలు రావడానికి.ప్రభుత్వ పథకాలలో పారదర్శకత కోసం.ప్రత్తి,వరి కొనుగోలుపంట రుణాలకు ఇది కీలకం.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా పొందవచ్చు.వరి కొనుగోలు మరియు పంట రుణాల కోసం.ప్రభుత్వ పథకాలలో పారదర్శకత పెరుగుతుంది.అవసరమైన పత్రాలుఆధార్ కార్డు భూమి పట్టా పాసు బుక్కు ఆధార్ లింకు మొబైల్ నంబర్ ఎక్కడ నమోదు చేసుకోవాలి మీ గ్రామ పరిధిలోని రైతు వేదికనందు వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ వద్ద దగ్గరలోని అన్ని మీసేవ కేంద్రాలలో చేయబడును. రిజిస్ట్రేషన్ షెడ్యూల్ ఏప్రిల్ 22 నుండి 30 వరకు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం పరచుకోవాల్సిందిగా తెలియజేయడమైనది.

## తాగునీటి సమస్యపై తక్షణ చర్యలు తీసుకున్న మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



నేరెడ్ మెట్,ఏప్రిల్ 22:వినాయక నగర్ డివిజన్ పరిధిలోని లాల్వానీ నగర్ అసోసియేషన్ కాలనీ నివాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తక్షణ స్పందనతో పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం స్థానికులకు ఊరట కలిగించింది.కాలనీలో బోరు నీరు తీవ్రంగా కలుషితమవుతున్న నేపథ్యంలో, డ్రైనేజీ నీరు బోర్లలోకి చేరి తాగునీటి నాణ్యత పూర్తిగా దెబ్బతింటోందని నివాసులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి కొరత తీవ్రంగా ఉండటంతో అందుబాటులో ఉన్న బోరు నీరే వినియోగించాల్సి వస్తున్నా, అదే నీరు కాలుష్యానికి గురవ్వడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై వెంటనే స్పందించిన క్యానం రాజ్యలక్ష్మి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు ప్రారంభించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ జనరల్ మేనేజర్ సునీల్‌కు సమస్య తీవ్రతను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.దీనికి స్పందించిన అధికారులు కాలనీలో పర్యటించి శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టారు. డ్రైనేజీ నీరు బోర్లలోకి చేరకుండా నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు, తాగునీటి నాణ్యత మెరుగుపరిచేందుకు సాంకేతిక చర్యలు అమలు చేయనున్నట్లు తెలిపారు.మాజీ కార్పొరేటర్ చొరవతో సమస్య పరిష్కార దిశగా చర్యలు ప్రారంభమవడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించినందుకు క్యానం రాజ్యలక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.డ్రైనేజీ మరియు తాగునీటి పైపులైన్ వ్యవస్థల నిర్వహణలో లోపాలు తలెత్తినప్పుడు ఇలాంటి సమస్యలు ఉద్భవిస్తాయని, ముఖ్యంగా వేసవి కాలంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కాలుష్యం ప్రభావం మరింత పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. లాల్వానీ నగర్‌లో తక్షణ చర్యలు చేపట్టడం వల్ల సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించినప్పటికీ, భవిష్యత్తులో పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అవసరమని స్థానికులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సునీల్, టీ నవీన్ (వాటర్ వర్క్స్ మేనేజర్), కార్యకర్తలు ఓం ప్రకాశ్, సాయి సురేష్, మహేష్, కాలనీ వాసులు ప్రేమ్, తాహిర్, కరుణాకర్, గోపాలు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుతో అధిక లాభాలు

--వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఏన్కూర్, నేటి శుభోదయ::రైతులు పామాయిల్ సాగుచేసుకొని అధిక లాభాలు పొందవచ్చని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయక్ కోరారు. మండల కేంద్రమైన ఏన్కూరులో మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు పామాయిల్ తోటను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన అన్నారు. రైతులు పామాయిల్లో ఇతర అంతర పంటలు వేసుకోని లాభాలు చేకూర్చుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రోత్సాహంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతులు పామాయిల్ సాగు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, జిల్లా కమిటీ కార్యదర్శి సామేలు, రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర సురేష్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, మాలోత్ నరసింహారావు, గొల్ల చిన్నస్వామి, వీరు నాయక్,మాదినేని అశోక్, నిమ్మల నరేందర్, వక్కంతుల సాగర్, పంతగాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం

– 200 మందికి పైగా కంటి పరీక్షలు




వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ కంటి ఆస్పత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ గ్రంథాలయం ప్రైమరీ స్కూల్ దుద్దేపుడి నందు బుధవారం మెగా కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ క్యాంపు చైర్మన్ మోరంపూడి అనసూర్య, కోచ్ చైర్మన్ మోరంపూడి శ్రీధర్ ప్రారంభించారు. డాక్టర్ రవిచంద్ర ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్యానికి సుమారు 200 మందికి పైగా ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు చైర్మన్, కో చైర్మన్ మోరంపూడి అనసూయ, శ్రీధర్ మాట్లాడుతూ వైరా కంటి ఆసుపత్రి పేదలకు నిరుపేదలకు కంటి సేవలు అందిస్తూ జిల్లాలోనే ప్రథమ



స్థాయిలో ఉండటం అభినందించదగ్గ విషయమని ఆమె తెలిపారు. ఇటువంటి శిబిరాలను గ్రామాలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఏర్పాటు చేసి సేవలందించడం పట్ల వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి క్లబ్ అధ్యక్షులు గోగడ రవి, సెక్రటరీ ఎంవివిఎస్ రమణ, కోశాధికారి చల్లగుండ్ల అప్పారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఎన్నికలు ఏప్రిల్ 29

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కోర్టు న్యాయవాద సంక్షేమ సంఘ ఎన్నికలలో నలుగురు డైరెక్టర్ల గాను ఏడుగురు అభ్యర్థులు పోటీ చేయుచున్నారు. అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరిగినది. సొసైటీ ఎన్నికలు 29.4.2026, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించబడును. కావున సొసైటీ సభ్యులందరూ తమ యొక్క ఓటర్ గుర్తింపు కార్డు (అనగా బార్ ఆసోసియేషన్ యొక్క ఐడి కార్డ్ ) చూపి ఓటు హక్కు వినియోగించుకోవలని ఎన్నికల అధికారులు జి రమేష్, కే శేఖర్ రాజు , స్పందన రెడ్డి తెలియజేశారు. సూచన:- ప్రతి అభ్యర్థి నలుగురు అభ్యర్థులకు ఓటు వేయవలసి ఉంటుందని వారు తెలిపారు.

## ప్రత్యేక ఓటరు పునర్విమర్శలో ఉద్యోగులు ముందుండాలి

: జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్




నేరెడ్ మెట్,ఏప్రిల్ 22:ప్రత్యేక ఓటరు పునర్విమర్శ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వ, మున్సిపల్ సంస్థలకు చెందిన ఉద్యోగులు ముందుండి సహకరించాలని జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక పునర్విమర్శ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు.మల్కాజ్గిరి జోనల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన వివిధ విభాగాల ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసి ఒకే పోలింగ్ కేంద్రానికి అనుసంధానం చేసే ప్రక్రియ చేపట్టారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తి తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ, మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఉద్యోగులు నిర్లక్ష్యం వహించకుండా తమ వివరాలను సరిచేసుకొని ఓటరు జాబితాకు అనుసంధానం చేసుకోవాలని కోరారు. ముందుగా ఉద్యోగులతో ఈ ప్రక్రియను పూర్తి చేసి, అనంతరం సాధారణ ప్రజలకు విస్తరించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైనదని, దానిని వినియోగించుకోవడం ప్రజాస్వామ్య బలానికి మూలాధారం అని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి తన ఓటును సక్రమంగా నమోదు చేసుకోవడంతో పాటు ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు.భవిష్యత్తులో కళాశాలలు, చౌక ధరల దుకాణాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల్లో ఈ కార్యక్రమాన్ని విస్తరించి ప్రతి ఓటరికి చేరువ చేస్తామని అధికారులు తెలిపారు.ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అన్న భావనతో, ప్రత్యేక పునర్విమర్శ కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారి దయానంద్, అధికారులు చింత శ్రీనివాస్, నిర్మల, శ్రవణ్, గురుభూషణ్, అబ్దుల్, పారిశుధ్య, మలేరియా విభాగాల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ 19వ వార్షికోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ 10 వ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ అధినేత డాక్టర్ చలమాల హైమావతి ఖమ్మం మారెమ్మ గుడివద్ద ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా కొలహాలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స భాధ్యక్షులుగా ఖమ్మం జిల్లా మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి అధ్యక్షులు డాక్టర్ సిరికొండ వెంకటేశ్వర్లు వ్యవహరించారు. తొలుత సంస్థ అధినేత హైమావతి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా హేమ స్వచ్ఛంద సంస్థ ద్వారా వేలాది మంది మహిళలకు కుట్టుమిషన్ నేర్పించి తమ కాళ్ళమీద తాము నిలబడేలా స్వయం ఉపాధి పథకం ద్వారా కుట్టుమిషన్లు ఇప్పించామని చెప్పారు. కుటుంబ సమస్యలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించి ఎన్నో కుటుంబాలను నిలబెట్టాను.ఇలా నాకు నేనుగా సామాజిక భాధ్యతగా వందలాది గ్రామాలలో ఇప్పటికి నిరంతరం కార్యక్రమాలను కొనసాగిస్తున్నాను. ఇందుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి మగవారికి " తెలుగు కీర్తి అవార్డు" ను మహిళలకు "స్టార్ మహిళా అవార్డు" లను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి పద్మావతి, పాలంచ రామారావు, అచ్యుత్ ప్రసంగిస్తూ. శ్రీ హేమ స్వచ్ఛంద సంస్థ" కార్యక్రమాలను సంస్థ అధినేత డాక్టర్. చలమాల హైమావతి సేవలను కొనియాడారు. అనంతరం చలమాల శ్రీనివాస్ గౌడ్-కావ్యకుమారి గౌడ్ ల కుమార్తె చిరంజీవి దీక్షిత గౌడ్ "అన్నప్రాసన" కార్యక్రమాన్ని, నాయనమ్మ డాక్టర్. చలమాల హైమావతి. చేతుల మీదుగా ఘనంగా జరిపించార.

## సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య భద్రతపై అవగాహన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22,( నేటి శుభోదయ), కొత్తగూడెం ఏరియాలోని పీవీ కె నెంబర్.5 ఇంక్లైన్ మైన్‌లో సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించబడింది.1వ షిఫ్ట్ 2వ షిఫ్ట్‌లలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత ఉద్యోగులకు ఎండాకాలంలో సంభవించే హీట్ స్ట్రోక్, డీహైడ్రేషన్ వంటి సమస్యల గురించి వివరించి, వాటి నివారణకు తగిన జాగ్రత్తలను సూచించారు. తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుండి రక్షణ పొందడం వంటి ముఖ్యమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యంపై అవగాహన మరింత పెరిగింది. ఉద్యోగులు ఈ సూచనలను పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. సింగరేణి సంస్థ ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత తో పాటు మైన్ మేనేజర్ శ్యామ్ ప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్, ఏఐటీయూసీ పిట్ సెక్రెటరీ భూక్యా రమేష్, ఐ ఎన్ టి యు సీ పిట్ సెక్రెటరీ చిలక రాజయ్య ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం డిపోలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృతం డిపోకే పరిమితమైన బస్సులు

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ పల్నాటి జంగయ్య ఆర్టీసీ కార్మిక జేఏసీ**

**రాష్ట్ర ప్రభుత్వం దిగిచ్చేంత వరకు సమ్మెను ఉధృతం చేస్తాం హెచ్చరిక**

**పోలీస్ ఉన్నత అధికారి డిసిపి పర్యవేక్షణ**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 22: ఇబ్రహీంపట్నం బస్సు డిపో కే పరిమితమైన ఆర్టీసీ బస్సులు సమ్మెలో పాల్గొన్న ఆర్టీసీ కార్మికులు... మా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న ఆర్టీసీ కార్మికులు సమస్యలను పరిష్కరించే వరకు వీధిలోకి రామ్మని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్ల మద్దతు తో ఇబ్రహీంపట్నంలో ఆందోళన చేపడుతున్న కార్మికులు ధర్నాని ఉద్దేశించి మాట్లాడుతున్న ఇబ్రహీంపట్నం డిపో చైర్మన్. యాదగిరి జేఏసీ వైస్ చైర్మన్ . సురేష్ యాదవ్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ యూనియన్ చైర్మన్. పల్నాటి జంగయ్య మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా మా ఆర్టీసీ కార్మికుల సమస్యలు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు ఆర్టీసీ కార్మికుల పైన వేధింపులు జరుగుతున్నాయని



ఆవేదన వ్యక్తం చేశారు పిఆర్సిలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల అందర్నీ ప్రభుత్వ ఉద్యోగుల తక్షణమే గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కి హెచ్చరించారు మా సమస్యలు పరిష్కరించుకుంటే ఆర్టీసీ కార్మికుల అన్ని యూనియన్ కలుపుకొని రాష్ట్రీయప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## హిందూ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న మాణిక్యమ్మ గూడా సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ





( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. అమీర్పేట్ గ్రామంలో పెద్ద ఎత్తున హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాణిక్యమ్మ గూడా గ్రామ సర్పంచ్ జెన్నపల్లి పద్మకృష్ణ పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ ఆదిత్య పర స్త్రీ స్వామి.. ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, జి పద్మజ భగవత్, తోపాటు గ్రామ పాలకవర్గం సభ్యులు పిఏసిఎస్ వైస్ చైర్మన్ డి వెంకట్ రెడ్డి అలాగే గ్రామ పెద్దలు వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు గ్రామ సంఘాల మహిళలు యువకులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## వికారాబాద్ బహుజన సమాజ్ పార్టీకి కొత్త ఊపు

**అసెంబ్లీ ఇన్చార్జిగా ఫిరంగి జనార్ధన్**



వికారాబాద్ 22ఏప్రిల్ నేటి శుభోదయ : వికారాబాద్ జిల్లాలో వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీ వికారాబాద్ నూతన అసెంబ్లీ కమిటీ ఏర్పాటు" వికారాబాద్ నడిబొడ్డున నిర్మాణం జనార్దన్ అడ్వకేట్ వికారాబాద్ అసెంబ్లీ ఇన్చార్జిగా బాధ్యతలు... తనతో పాటు 50 మందితో చేరికలు ... చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ సయ్యద్ అమీర్ అసెంబ్లీ అధ్యక్షుడు మహేందర్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున బహుజనులకు రాజకీయ అండగా నిలుస్తామని బహుజన రాజ్యాధికార లక్ష్యం దిశగా ప్రయాణిస్తామని కాన్సిరాం మాయావతి గార్ల ఆశయ సాధన కోసం అలుపెరగని ఉద్యమాన్ని నిర్మిస్తామని మాట్లాడడం జరిగింది, ఫిరంగి జనార్ధన్ అడ్వకేట్ కు తోటి న్యాయవాదులు శాలువతో సల్మానించడం జరిగింది , అడ్వకేట్ తులసి రామ్ నాయక్, నరహరి నాయక్, రమేష్ నాయక్, మల్లేష్ విజయ్ అనిల్ ప్రవీణ్ రాము శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది

## నారాయణఖేడ్ లో ఆర్టీసీ కార్మికుల సమ్మె

**బస్సులు బంద్, ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు**

**ఆర్టీసీ డిపోలో ఎక్కడికి అక్కడే నిలిచిపోయిన బస్సులు**



నారాయణఖేడ్ ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండలాలకు ప్రధానంగా సంగారెడ్డి, జోగిపేట్ హైదరాబాద్ రూట్ వ్యాప్తంగా టీజీఎస్ ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. సమస్యలు పరిష్కరించాలంటూ ప్రభుత్వంతో నిన్న (మంగళవారం) జరిగిన చర్చలు విఫలం కావడంతో అర్ధరాత్రి నుంచే బస్సులను నిలిపివేశారు కార్మికులు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాల్సిందే అంటూ ఆర్టీసీ జేఏసీ సమ్మె సైరన్ మోగించింది. దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితం అయ్యాయి. సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ డిపోలో బస్సులను పూర్తిగా నిలిపివేశారు. కార్మికులు సమస్యలను ముగించి డిపోలో తెల్లవారుజామునుండే బంద్ పాటించారు. ముందస్తు చర్యగా పోలీసులు డిపోలో మోహరించారు. ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో ప్రజలు నారాయణఖేడ్ బస్టాండ్ లో ఉదయం నుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కాగా, ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన 32 హామీలను నెరవేర్చాలని ఆర్టీసీ కార్మికులు సమ్మె బాట పట్టారు..

## పోచమ్మ గుడిలో దొంగతనం చేసిన దొంగ అరెస్ట్

**వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి ఆదినారాయణ.**

**టూ టౌన్ సీఐ ప్రతాప్ ఎస్సై కిషోర్ ని అభినందించిన డి ఎస్ పి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 22, (నేటి శుభోదయ), ఈనెల ఏప్రిల్20 న అర్ధరాత్రి పోచమ్మ గుడి లో దొంగతనం కేసులో దొంగను అరెస్టు చేసి ప్రెస్ మీట్ నిర్వహించిన కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ టూ టౌన్ సిఐ ప్రతాప్. సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ పోచమ్మ గుడిలో హుండీనీ పగలగొట్టి అందులోనే 300 రూపాయలు అమ్మవారి త్రిశూలం దొంగలించుకొని వెళ్లగా అట్టి విషయంలో కొత్తగూడెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడినది అదే రోజు అర్ధరాత్రి రామవరం పునందాసు గడ్డలో భూక్య లావణ్య కిరాణా షాపు నందు దొంగతనం జరిగి కొన్ని మద్యం బాటిళ్లు, 4000 రూపాయలు నగదు దొంగిలించి పడగా అట్టి విషయమై కేసు నమోదు చేయబడినది. అట్టి విషయమై కొత్తగూడెం టు టౌన్ సిఐ ప్రతాప్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేయుచుండగా పాలిటెక్నిక్ కాలేజ్ సమీపంలో గతంలో పలు నేరాలకు పాల్పడిన మర్రిగూడెం గ్రామానికి చెందిన మడివి భద్రయ్య తండ్రి సింగయ్య అను వ్యక్తి అనుమానంతో ఒక సంచి తో తిరుగుతుండగా అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా అతను పోచమ్మ గుడిలో జరిగిన దొంగతనం నేనే చేశానని అందులోని హుండీని పగలగొట్టి అందులో వున్న 300 రూపాయలు దొంగిలించినానని, ఇంకా ఏమైనా దొరుకుతాయని వెతుకుతుండగా అమ్మవారి చేతిలో ఉన్న త్రిశూలం కనపడగా త్రిశూలం గట్టిగా లాగగా అమ్మవారి చేయి విరిగినది త్రిశూలం దొంగిలించినానని అంతకుముందు రామవరం లోనీ వనందాసు గడ్డలో చిట్టి రామవరం వెళ్లే దారిలో ఉన్న కిరాణం షాపులో దొంగతనం చేసి మద్యం బాటిల్లు, 4000 రూపాయలు నగదును దొంగతనం చేశానని నేరం ఒప్పుకున్నాడు. అట్టి వ్యక్తి మద్యం బాటిలను కొన్ని అమ్ముకోగా, అతని వద్ద 13 కోటర్ బాటిల్స్, 300 రూపాయల నగదు దొరకదా పంచుల సమక్షంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ పంచనామ ద్వారా స్వాధీన పరుచుకొని సదరు ముద్దాయి మడివి భద్రయ్యను అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం పంపించడం జరుగుతుందని కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ తెలియ చేసినారు.


## ఆర్టీసీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలి - రవికుమార్ యాదవ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :ఆర్టీసీ కార్మికుల తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని హెచ్సీయూ డిపో, మియాపూర్ డిపో ల వద్ద గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సంపూర్ణ మద్దతు తెలియచేసారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు యూనియన్లను పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను ఈ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తున్న కార్మికులను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్లను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధించుకునేందుకు చేస్తున్న పోరాటానికి.. ఆర్టీసీ కార్మికుల పక్షాన భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియచేసారు. ఇకనైనా ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లేష్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాము, రాఘవేంద్ర,దరగయ్య, సుభాష్ గౌడ్, శ్రీనివాస్, రాజాబాబు మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం, బోనాలలో పాల్గొన్న

**జిల్లా ఉధ్యక్షుడు అంజా గౌడ్**



నారాయణఖేడ్ ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ వార్షికోత్సవం, బోనాలల్లో పాల్గొన్న కల్లేరు మండలం గౌడ సంఘం నాయకులు కమిటీ నిర్వాహకులు, నారాయణఖేడ్ నియోజకవర్గ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు: జిల్లా ఉధ్యక్షుడు: అంజా గౌడ్ పాల్గొని ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం మంగళవారం రాత్రి 7:00 గంటలకు బోనాలు నిర్వహించారు.కల్హేర్ మండల కేంద్రం లో గౌడ సంఘం, మండల ప్రజా ప్రతినిధులు నాయకులు ఆలయ కమిటీ నాయకులు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అపాధ్యక్షులు: అంజా గౌడ్, భూమా గౌడ్ గారి కి పూలదండ శాలువా తో ఘనంగా సన్మానించారు. కల్లేరు మండల అవాన్న మేరకు కళ్యాణ మండల్లో పాల్గొని అమ్మవారి పైన ఉండాలని కోరుతూ గౌడ సంఘం నాయకులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అమ్మవారి ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని అలాగే సిరిసంపదలతో ప్రకృతి సహకరించాలి అన్నారు.ఈ కార్యక్రమానికి కల్హేర్ మండల కార్మిక గౌడ సంఘం నాయకులు బాలరాజు గౌడ్, గీత కార్మికులు,సోదరులు గౌడ బంధు మిత్రులందరూ సహకరించినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో కల్హేర్ మండల ప్రజలు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

**రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు**

**మార్పును కోరుకుంటున్నారు.. చిర్రా రవీందర్ యాదవ్..**



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి తెలంగాణ ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందులలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కూడిన చిత్రపటాన్ని అందించారు. ఫోటో ఫ్రేమ్ ను చూసి చాలా బాగుందని కితాబిచ్చారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహిస్తున్న భారాస పార్టీ కార్యక్రమాల తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. అలాగే తన సొంత ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విధానం బాగుందని ప్రశంసలు కురిపించారు. మరోవైపు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నుంచి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఆశిస్తుండటంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తన మద్దతు ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారని తెలిపారు. పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ తెలిపారని పేర్కొన్నారు. ఇరువురి మధ్య కొద్ది సేపు ఆత్మీయ సమావేశం కొనసాగగా, పలు కీలక అంశాలు చర్చించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో వైఎస్ జగన్ అధికారంలోకి రానున్నట్లుగా పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో విప్లవాత్మక మార్పులు జరగనున్నట్లుగా వెల్లడించారు.

## దివంగత నేత ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎంఎ సమీర్




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 12:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గా లకు ఆశాజ్యోతిల అలుపెరుగని కార్యదీక్షపరుడు ఎప్పటికీ మర్చిపోలేని మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంశాఖ మంత్రులు స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రా రెడ్డి వర్ధంతి సందర్భంగా మహేశ్వరం లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో,.. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దలు కార్యకర్తలు అందరూ కలిసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్ ఉప సర్పంచ్ జోరల రమేష్ కరొళ్ల చంద్రయ్య ముదిరాజ పోతర్ల అంబయ్య యాదవ్ స్వర్ణ గంటి ఆనందం పిఏసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య కాడమోని ప్రభాకర్ వార్డ్ సభ్యులు స్వర్ణగంటి సంజీవ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికల మహేందర్ ముదిరాజ్ మరియు సున్నం కృష్ణ ఆవుల కాడి శ్రీశైలం దుడ్డు కృష్ణ పోల్కం కృష్ణయ్య మీదింటి సురేష్ కావలి చంద్రయ్య కటికల పరమేష్ దయానంద్ తేల్జెరి శ్రీశైలం కాకి నాగేష్ కటికల శంకర్ తెల్జీరి లక్ష్మయ్య గాజుల రాజు వద్ది శీను పి చంద్రయ్య రేవెల్ల రాజలింగం టింగిరికారి రవి పాల్గొన్నారు

## మహాకారుణ అహింసా సద్భావన ర్యాలీ



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- :దమ్మపేట మండల కేంద్రంలో మండలపల్లి పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ వారి ఆధ్వర్యంలో 7 రోజుల జ్ఞాన సప్తాహం లో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానం చేయడం ద్వారా ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి లభిస్తుందని తద్వారా ఆత్మ జ్ఞానంతో పాటు ఆరోగ్యం లభిస్తుంది అని లబ్ది పొందిన సాధకులు తెలిపారు. జీవహింస వద్దు - శాఖాహారం ముద్దు, ఏ జీవిని చంపే హక్కు ఎవరికి లేదు, ప్రేమించు ప్రేమించు ప్రతీ జీవిని ప్రేమించు ప్లకార్డులు చేత పట్టుకొని, నినాదాలు చేసిన శాఖాహార ప్రియులు, మానవులంతా శాకాహారులు కావాలని ర్యాలీలో పాల్గొన్న వక్తలు కోరారు. ఈ కార్యక్రమంని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు వడ్లమూడి శ్రీనివాసరెడ్డి, శ్రీను, రజిని సప్తాహం మరియు ర్యాలీ లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు హర్షణీయం

**కేసీఆర్, హరీశ్ రావు కు శుభాకాంక్షలు**

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



నేటి శుభోదయ, ఏప్రిల్ 22 సంగారెడ్డి ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా హర్షించారు. న్యాయస్థానంలో అంతిమంగా సత్యం, ధర్మమే గెలిచాయంటూ పార్టీ అధినేత కేసీఆర్ గారికి, మాజీ మంత్రి హరీశ్ రావు గారికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు సత్యం, ధర్మం పక్షాన నిలిచింది. ఇది బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రైతాంగానికి దక్కిన నైతిక విజయం. తెలంగాణ జలప్రదాత కేసీఆర్ కి, ప్రాజెక్టు నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ మంత్రి హరీశ్ రావు కి నా ప్రత్యేక శు భాకాంక్షలు.కేవలం రాజకీయ కక్షసాధింపుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘోష్ కమిషన్ వ్యాఖ్యలు చెల్లవని కోర్టు తేల్చిచెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించి సాగించిన విచారణ కేవలం రాజకీయ డ్రామా అని స్పష్టమైంది.కేవలం రెండు పిల్లర్లకు చిన్న రిపేర్లు చేస్తే సరిపోయే దానికి.. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన దుష్ప్రచారం, రాజకీయ కుట్రలు ఈ తీర్పుతో ప్రజల ముందు బట్టబయలయ్యాయి.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరమే. కేసీఆర్ గారి అద్భుత సృష్టిని, కేసీఆర్ గారి కష్టాన్ని మసిపూసి మారేడుకాయ చేయాలని చూసిన కాంగ్రెస్ నాయకులకు హైకోర్టు తీర్పుతోనైనా జ్ఞానోదయం కావాలి.హైకోర్టు తీర్పు తర్వాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఇకనైనా ఈ కక్షసాధింపులు, రాజకీయ డ్రామాలు కట్టిపెట్టి.. వెంటనే ఆ పిల్లర్లకు మరమ్మతులు పూర్తి చేసి తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాలి.

## ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు

**ప్రజల శ్రేయస్సే లక్ష్యం ప్రజాప్రతినిధులు సేవాభావంతో పనిచేయాలి.**

**వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు..**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22,( నేటి శుభోదయ),ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ తదితరులు పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా మంత్రి ఇల్లందు 10వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తడికమల్ల భాగ్యమ్మ, కోడిమల్ల లక్ష్మి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, పూజలు నిర్వహించి లబ్ధిదారులతో కలిసి గృహాలను ప్రారంభించారు. అనంతరం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన చైర్పర్సన్ గది ప్రారంభించి, చైర్ పర్సన్ కిరణ్ మిత్రకు శుభాకాంక్షలు తెలిపారు. ఆపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇల్లందు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని అన్నారు . ఇల్లందు అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం, త్వరలో రెండు విడతల్లో నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అందరికీ సమానంగా అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లు ప్రతిరోజూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలతో నిత్యం సంబంధం పెంచుకుంటూ ఉదయం, సాయంత్రం సమయం కేటాయిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం పని చేస్తుందని, ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతగా ప్రజలకు సేవ చేయాలని మంత్రి కోరారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు అనుభవం లేదని భావించకుండా అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ , మంత్రి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో 200 నుంచి 700 ఓట్ల మెజారిటీతో గెలుపొందారున్నారు. కొత్తగా వార్డు కౌన్సిలర్లు ప్రతి వార్డులో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో నీటి సమస్యలు లేకుండా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, వాట్సాప్ గ్రూప్ల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖ ఫీడింగ్ రవీందర్ నాథ్, తాసిల్దార్ ఎంపీడీవో ధన్సింగ్,మున్సిపల్ వైస్ చైర్మన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా భాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి, ఐపిఎస్



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 22 నేటి శుభోదయ, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా చైతన్య రెడ్డి, ఐపిఎస్. ఈ రోజు తేది:22.04.2026న బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్. ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.చైతన్య రెడ్డి, ఐపిఎస్., 2022 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు.

# ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపు రహదారి భద్రత ప్రమాణాలు

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి**




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 22:బుధవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ చంద్రారెడ్డి కలెక్టరేట్ మినీ హాల్‌లో జిల్లా రహదారి భద్రతా కమిటీ డి ఆర్ ఎస్ సి సమావేశాన్ని నిర్వహించి, కమిటీ సభ్యులందరితో కలిసి రహదారి ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో సంబంధిత శాఖలు చేపడుతున్న రహదారి భద్రతా చర్యలు యంత్రాంగంపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో శాఖాధికారులు లేవనెత్తిన వివిధ అంశాలు మరియు సూచనలపై చర్చ జరిగింది ఈ వివరాలన్నింటినీ ఆర్&బి శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్లు ఈ ఈ ఎస్ నమోదు చేసుకున్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**వరంగల్ పోలీసుల బంపర్ ఆఫర్:'మత్తు వదలితే.. కేసు మాఫీ'**





వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 22 నేటి శుభోదయ: తోటివారి ఒత్తిడికి లొంగి చట్టవిరుద్ధమైన మత్తుపదార్థాలను తీసుకోవద్దు. మత్తుపదార్థాలకు, వాటి దుర్వినియోగాన్ని ప్రోత్సహించే స్నేహితులకు దూరంగా ఉండండి అని వరంగల్ పోలీస్ శాఖ హెచ్చరిస్తుంది.మత్తు పదార్థాలకు బానిసైన యువతలో మార్పు తీసుకువచ్చేందుకు బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది."మత్తు వదలరా.. కేసు మాఫీ చేసుకోరా" అనే నినాదంతో ఒక ప్రత్యేక అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది.డ్రగ్స్ అలవాటు కారణంగా నేరాల బాట పట్టిన వారు లేదా బాధితులుగా మారిన వారు తమ అలవాటును వదులుకునేందుకు పోలీసులు ఈ సువర్ణావకాశాన్ని కల్పిస్తున్నారు.డ్రగ్స్ బాధితులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, డీ-అడిక్షన్ సెంటర్లలో చేరి పూర్తిస్థాయిలో చికిత్స పొందితే, వారిపై ఉన్న పాత కేసులను తొలగిస్తామని పోలీసులు ప్రకటించారు.యువత తమ భవిష్యత్తును పాడు చేసుకోకుండా, మత్తు భూతం నుండి బయటపడి సాధారణ జీవితాన్ని గడిపేలా చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలో సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. యువతలో మార్పు కోసం పోలీసులు చేస్తున్న ఈ కృషిపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూనే, వాటికి దూరంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం (డి.పి.ఓ)లో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహించి, హైదరాబాద్ సిటీ కమిషనరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా బదిలీపై వెళ్తున్న ఇ. కళ్యాణి, ఎ.ఓ గారికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఘనంగా వీడ్కోలు పలికారు




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 22నేటి శుభోదయ , ప్రతినిధి: ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎ.ఓ ని ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని అన్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, పోలీస్ రిక్రూట్మెంట్, కొత్త కానిస్టేబుల్స్ రిపోర్ట్ చేసిన మొదటి నెలలోనే వేతనం అందేలా సమర్థవంతంగా పనిచేసారని కొనియాడారు.ప్రతి విషయాన్ని సవాలుగా స్వీకరించి, నిర్ణీత గడువులో పూర్తి చేసే తత్వం ఆమెదని అన్నారు. హైదరాబాద్ సిటీ కమిషనరేట్‌లో కూడా ఇదే విధంగా విధులు నిర్వహించి, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. జిల్లాకు ఆమె అందించిన సేవలను కొనియాడుతూ.., జ్ఞాపికను అందజేశారు.ఎ.ఓ కళ్యాణి మాట్లాడుతూ, గడిచిన మూడు సంవత్సరాల్లో రిక్రూట్మెంట్ వంటి కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి డి.పి.ఓ సిబ్బంది సహకారమే కారణమని అన్నారు. సిబ్బంది చూపించిన ప్రేమ, ఆప్యాయతలను ఎప్పటికీ మరిచిపోనని తెలిపారు. సిబ్బంది అందరూ ఇదే విధంగా విధులు నిర్వహిస్తూ, సర్వీస్‌లో మంచి పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఎఓ పద్మావతి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్లు రమేష్, కిరణ్ కుమార్, లాలూ నాయక్, నాగేశ్వర్ రావు, సూపరింటెండెంట్లు అశోక్, మోహనప్ప, డి.పి.ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ డిపోలో 54 బస్సులు: డిఎం సుబ్రహ్మణ్యం



నారాయణఖేడ్ ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి:ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని డి ఎం సుబ్రహ్మణ్యం తెలిపారు. నారాయణఖేడ్ డిపోలో 54 బస్సులు, 110 మంది కండక్టర్లు, 88 మంది డ్రైవర్లు ఉన్నారన్నారు. కేవలం రెగ్యులర్ సిబ్బంది మాత్రమే సమ్మెలో ఉన్నారని, ఔట్సోర్సింగ్ డ్రైవర్లు విధులకు హాజరైతే వారికి శిక్షణ ఇచ్చి బస్సులు నడపడానికి ప్రయత్నిస్తామని వెల్లడించారు.సమ్మె ఎఫెక్ట్... ప్రైవేట్ వాహనాలే దిక్కు!ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు కార్మికులు సమ్మె బాట పట్టడంతో నారాయణఖేడ్ డిపోలో బస్సులు నిలిచిపోయాయి.



ఉదయం నుంచి ఒక్క బస్సు బయటకు రాకపోవడంతో ప్రయాణికులుఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గమ్య స్థానాలకు చేరుకోవడానికి ప్రమాదకరమని తెలిసినా, తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ వాహనదారులు ఇష్టానుసారంగా చార్జీలు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు.

# సంగాయిపల్లి గ్రామ ప్రజల కష్టాలు తీర్చడమే నా లక్ష్యం సర్పంచ్

**స్కూల్ కాంపౌండ్ కు,మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ మరియు వాటర్ ఫిల్టర్ కు మరమ్మత్తులు, ప్రారంభం, -సర్పంచ్ నిర్మల-శ్రీశైలం యాదవ్**



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సంఘయపల్లి గ్రామంలో స్కూల్ కాంపౌండ్, మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ,శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ అనంతరం గత కొంతకాలంగా ఫిల్టర్ వాటర్ (నీటి శుద్ధి)కేంద్రం పరికరాలకు మరమ్మతులు చేసి, త్రాగునీరు ఉపయోగంలోకి తీసుకురావడం జరిగింది.గ్రామస్తుల ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకొని తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో వాటర్ ఫిల్టర్ ను నిర్వహించడం జరిగింది. నీటి శుద్ధి కేంద్రానికి మరమ్మత్తులు చేసి త్రాగునీరు ఇబ్బంది లేకుండా చేసిన సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్.ఈ కార్యక్రమంలో రాంపూర్ ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ముదిరాజు,సెక్రటరీ రమేష్ నాయక్ , వార్డు సభ్యులు:పెరుమళ్ళ నరేష్,పబ్బ రమేష్, కాకి రాము,యువ నాయకులు పబ్బసంపత్ కుమార్, మరియు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ ఉపసర్పంచ్లు మాజీ వార్డ్ మెంబర్, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - నేడు (ఏప్రిల్ 23) ఉదయం 10-00 గంటలకు బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో జయంతి కార్యక్రమం నిర్వహణ**

ఖమ్మం, నేటి శుభోదయ ::: నేడు (ఏప్రిల్ 23న) ఉదయం 10-00 గంటలకు కలెక్టరేట్ లోని రెండవ అంతస్తు రూమ్ నెంబర్ 30 లో ఉన్న జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వివిధ కులస్థులు, కుల సంఘ నాయకులు, ప్రతినిధులు, అధికారులు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# వికారాబాద్ ఆర్టీసీ సమ్మెకు బీజేపీ మద్దతు

**,సంఘీభావం తెల్పిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి**



వికారాబాద్ 22ఏప్రిల్ వికారాబాద్ :వికారాబాద్: ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర డాక్టర్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు.cడాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను కలుసుకుని వారికి నైతిక మద్దతు ప్రకటించారు. ఆర్టీసీ సంస్థ రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సేవలు అపారమని, ఉద్యోగుల సంక్షేమం కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారి న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని, వారి పోరాటానికి పూర్తి మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్ అవగాహన పై రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ




హైదరాబాద్ ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి :రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ, అవగాహన పై ప్రపంచవ్యాప్తంగా సుమారు 130 దేశాలలో చేపట్టిన 'వరల్డ్ లార్జెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ రన్' కోసం చేపట్టిన అవేర్నెస్ రన్ కార్యక్రమం గురించి నిర్వాహకులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ రన్ పై రూపొందించిన వాల్ పోస్టర్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు. 'గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్' ను హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో అక్టోబర్ నెల 11వ తేదీ 2026 న ఘనంగా నిర్వహించబోతున్నట్లు మంత్రికి నిర్వాహకులు వివరించారు. గత సంవత్సరం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ లో సుమారు 35 వేల మంది, 130 దేశాలలో సుమారు 3 లక్షల మందికి పైగా క్యాన్సర్ అవేర్నెస్ రన్ లో పాల్గొన్నారని మంత్రికి తెలియజేశారు. గ్రేసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా 130 దేశాలలో క్యాన్సర్ అవేర్నెస్ డ్రైవ్ పై చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన క్యాన్సర్ నివారణ, అవగాహన కార్యక్రమాల గురించి వెల్లడించారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసి అనుమానితులకు స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్ లను, కీమోథెరపీ సేవలను అందుబాటులో ఉంచామన్నారు. క్యాన్సర్ బాధితులకు అండగా నిలుస్తున్నామన్నారు. క్యాన్సర్ చికిత్సలకు ఎం.ఎన్.జే క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, నిమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ సేవలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ ఫౌండేషన్ సీఈవో డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి, యశోద ఆస్పత్రి ప్రతినిధి డా. సాయి కుమార్ రెడ్డి లు పాల్గొన్నారు.

# డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నమాచార్య జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :బుధవారం రోజు శ్రీ శంకరాచార్య జయంతి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమంను మియాపూర్ డివిజన్ హేమదుర్గా హైట్స్ నుంచి ప్రారంభమై భజనలు , కీర్తనలతో మియాపూర్ విలేజ్ మీదగా ఎస్ ఆర్ ఎస్టేట్స్ లోని శ్రీ సీతారామాంజనేయ ఆలయం వద్దకి చేరి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇట్టి ధార్మిక కార్యక్రమంలో పలు కాలనీలకి చెందిన భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల మంత్రి జోక్యం చేసుకోవాలి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గణేష్**



మంథని, ఏప్రిల్ -22, నేటిశుభోదయ : ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది. మంథని ఆర్టీసీ డిపో కార్మికులు విధులు బహిష్కరించి గేట్ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఆర్టీసీ కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు. కాబట్టి మంత్రి గారు వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో జోక్యం చేసుకొని ఆర్టీసీ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు అలాగే ఆర్టీసీ యాజమాన్యం సమ్మెను విచ్ఛినం చేయడానికి ప్రయత్నం చేస్తుందని శిక్షణలేని డ్రైవర్లతో బస్సులు నడిపించడం వల్ల బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ బస్సు ప్రమాదానికి గురైన ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు ఆర్టీసీ పెద్ద సంక్షేమ రంగమని గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణాలు చేస్తున్నారని ఇలాంటి సేవా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసి ఆర్టీసీని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి



వికారాబాద్ 22ఏప్రిల్ నేటి శుభోదయ :వికారాబాద్ మున్సిపల్ వార్డు నెంబర్ 10 అనంతగిరిపల్లి లో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి పాల్గొని భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా టౌన్ ఉపాధ్యక్షుడు రెడ్డి నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా సభ్యులు రెడ్డి శేఖర్, రాజు, నాగరాజు, మల్లేశం, బాలరాజు, వాట్ అధికారి శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జలమండలి అధికారులను నిలదీసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(నేటి శుభోదయ):గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్షాకోట్,బండ్లగూడ జాగిర్,కిస్మత్పూర్ డివిజన్లో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొనడంతో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్,ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి జలమండలి అధికారులను సమస్యలపై నిలదీశారు. నీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకుందని కొన్ని కాలనీలలో వారానికి 10 రోజులకు ఒకసారి మాత్రమే అది కూడా ఒక గంట మాత్రమే నీటి సరఫరా జరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులను నిలదీశారు.రోజువారి అవసరాలకు సరిపడా నీరు అందక ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారని వారన్నారు.వాటర్ లైన్ మెన్లు ఫిర్యాదులకు సమయానికి స్పందించకపోవడం సమస్యలను పట్టించుకోకపోవడం నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలు పరిస్థితిని మరింత జటిలం చేస్తున్నాయని వారు అధికారులను నిలదీశారు.మ్యాన్ పవర్ కొరత సరైన సిబ్బంది లేకపోవడం బాధ్యతారహిత్యం కారణంగా కనీస అవసరమైన నీటి సరఫరా కూడా సక్రమంగా జరగడం లేదని జలమండలి అధికారులను ప్రశ్నల వర్షం కురిపించారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నీటి సరఫరాను క్రమబద్ధీకరించాలని అధికారులను డిమాండ్ చేశారు.ఈ మేరకు అధికారులకు వినతిపత్రం అందజేశారు.జలమండలి అధికారులు తమ వైఫల్యాలను గ్రహించి ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.రోజు విడిచి రోజు నీళ్ల సరఫరా చేయాలని,ప్రజలకు త్రాగునీరు అందించడం ప్రాథమిక హక్కు అని దీనిపై నిర్లక్ష్యం అస్సలు సహించమని వారు అన్నారు.ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను పరిష్కరించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతి కుమార్,శాంతి నాయక్,మల్లీశ్వరి,జ్యోతి,మాధవి,రాజేష్,గోవర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలి




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఆర్టీసీ డిపోలో నుండి ఒక్క బస్సు కథలను ఇవ్వకుండా అడ్డుపడ్డ ఆర్టీసీ కార్మికులు.. మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె న్యాయబద్ధమైనదని ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని,ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నాం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,చేసి ఉద్యోగ భద్రత, వేతన సవరణ, ఖాళీ పోస్టుల భర్తీ, కార్మికులకు సంబంధించిన సంక్షేమ అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంలో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, కరోనా కాలంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన కార్మికుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. కార్మికుల





సమ్మెను అణిచివేయడానికి ప్రయత్నించడం కాకుండా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు.విద్యార్థి సంఘాలు ఎల్లప్పుడూ కార్మిక వర్గాల పక్షాన నిలుస్తుందని, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు కొనసాగిస్తామని స్పష్టం గా తెలిజేస్తున్నాం అని మహేశ్వరం ఆర్టిసి కార్మికులు స్పష్టం చేశారు"

నేటి శుభోదయ
గురువారం - 23 - ఏప్రిల్ - 2026

## ప్రభుత్వ పాఠశాలల లోనే నాణ్యమైన విద్య

**మండల విద్యాధికారి ఎస్ శంకర్**



సదాశివపేట ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై ముందస్తుబడిబాటలో భాగంగా సదాశివపేట మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఆత్మకూరు పాఠశాల సిబ్బంది ఈరోజు ఎంపీపీ ఎస్ మాల పహాడ్ మరియు ఎంపీ పిఎస్ ఏటిగడ్డ సంఘం మరియు యుపిఎస్ ఏటిగడ్డ సంఘం పాఠశాలను సందర్శించడం జరిగింది. ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు మరియు ఏడవ తరగతి పూర్తయిన విద్యార్థులకు జడ్.పి.హెచ్.ఎస్ ఆత్మకూర్ పాఠశాలలో ఉన్న నాణ్యమైన బోధన , వసతుల గురించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు గురించి, విద్యార్థుల తల్లిదండ్రులకు. విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వసతుల గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించడం. ప్రభుత్వ సహాయంతో అన్ని సౌకర్యాలను పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యను, విలువలతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలలోనే అందుతుందని తెలియజేశారు. అందుకొరకే జెడ్ పి హెచ్ ఎస్ ఆత్మకూరు పాఠశాలలో మీ విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు మండల విద్యాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం, మాలపహాడ్ మాజీ ఉప సర్పంచ్ కృష్ణ, ఉప, సర్పంచ్ మొగులయ్య. వార్డ్ సభ్యులు ఖలీల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గౌతమి, మహేష్ మరియు సుమలమ్మ, సంతోష్ , గోపాల్ ఉపాధ్యాయులు మరియు ఆయా పాఠశాలల సిబ్బంది సర్పంచులు వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.కొండాపూర్ మండలం తేర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేసిన నిర్మలా జగ్గారెడ్డి**



కొండాపూర్ ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని టీజీ ఐఐసీ చైర్పర్సన్ నిర్మలరెడ్డి తెలిపారు. బుదవారం మండల పరిదిలోని తేర్పోల్, ఎదురుగూడెం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ రూ 10 లక్షల తో నిర్మంచే మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా నిర్మల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని, మహిళల కోసం ప్రత్యేకంగా సఃఓఏమ, అభివృద్ది పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రతి మహఇళను కోటీశ్వరురాలిని చేసేందుకు డ్వాక్రా సంఘాల ద్వారా పావల వడ్డీకే రుణాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్రవలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ఇవే కాకుండా మహిళా సంఘాల సభ్యులకు ఇందరిమ్మ చీరలు, మహిళల పేరుపైన నూతన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఇళ్ళు లేని వారికి మహిళల పేరుమీదనే ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విడతల వారీగా రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. గత పాలకుల మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదన్నారు. గత 10 సంవత్సరాల గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సర్పంచ్ సతీష్, కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం గౌడ్. నర్సింలు, ప్రభుదాసు, అశోక్, గోపాల్ తో పాటు పంచాయతీ సభ్యులు, ఐకెపి వీఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణవార్త మాకు తీవ్ర విషాదం:ఎర్ర హరినాథ్



రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(నేటి శుభోదయ):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణవార్త మాకు తీవ్ర విషాదని నింపిందని ఎర్ర హరినాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయనతో కలిసి దిగిన ఫోటో మా జీవితంలో చిరస్మరణీయమైన మధుర జ్ఞాపకం.ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ఆయన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి.ఆయన స్మృతులు ఎల్లప్పుడూ మన హృదయాలలో నిలిచిపోతాయని గుర్తు చేసుకున్నారు.

## గంగారం మైలార్ బై తండాలో.. భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని మైలార్ బై తండా ఇంద్రమ్మ ఇల్లు కు ముగ్గు పోయడం జరిగింది గ్రామ ప్రజలకు మంచి పథకాలకు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తాం అలాగే ఆదర్శ గ్రామంగా గ్రామపంచాయతీ ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు కట్టుకోమని 99 రోజుల ప్రజా ప్రణాళిక భాగంగా ఇంకా కొన్ని ఇల్లు ముగ్గు పోయడానికి రెడీ అవుతున్నాయి సుమారుగా 45 ఇండ్లు కంప్లీట్ అయినాయి అతి త్వరలో 6 ఇండ్లుప్రారంభంసానికి గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఉపసర్పంచ్ మహేందర్ వార్డ్ మెంబర్స్ ఎం రవి ఎం మోహన్ ఎం శ్రీనివాస్ ఎం ధర్మ ఎం శంకర్ ఏం శ్రీనివాస్ ఏం రవి ఎం విజయ్ ఏం నీలా గ్రామ సెక్రెటరీ నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి



సంగారెడ్డి ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి :ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలనీ, ఆర్టీసీనీ ప్రభుత్వంలో విలీనం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో ఆర్టీసీ డిపో వద్ద వారి సమ్మెకు సీపీఎం ఆధ్వర్యంలో మద్దతు తెలుపుతూ జయరాజు మాట్లాడారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సమ్మెకు సీపీఐ (ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ మద్దతు ప్రకటిస్తున్నదన్నారు. ఉద్యోగాల భర్తీ, కార్మికుల బకాయిల చెల్లింపు, కార్మిక సంఘం ఎన్నికలు, ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్ తదితర 32 డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం వేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ 4 వారాల గడువు కోరడం సమ్మెను నీరుగార్చడమేనన్నారు. ప్రభుత్వం తక్షణమే జేఏసీ నాయకులతో చర్చలు జరిపి, ఆర్టీసీ కార్మికులకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మికులను ప్రభుత్వ ఉ ద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఒకే ఒక్క పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణనన్నారు. అలాంటి వథకంలో పని చేస్తున్న వీరి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. సంస్థను ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించాలన్నారు. ఏళ్ల తరబడి కనీస వేతనాలు, సౌకర్యాలు లేకుండా శ్రమ దోపిడీకి గురవుతున్న అవుట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల వివరించిన వైఖరి వల్లనే అధికారం కోల్పోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి కూడా అలాంటి గతి పట్టకుండా సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికుల మరియు ఆర్టీసీ కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు రమేష్ గౌడ్, సతీష్, రాజేష్, లక్ష్మణ్, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలి

**మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై ధ్వజమెత్తిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో మొక్కజొన్న కేంద్రాలపై ప్రతిపక్షాల ఆరోపణలు వారి ఉనికిని కాపాడుకొనేందుకే జిల్లా లోని బ్లాక్, మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవసభ్యులకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు, మండల ముఖ్య నాయకులకు,కార్యకర్తలకు దిశానిర్దేశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గతంలో పాలన గావించిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి, ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని అటువంటి ఆర్థికవ్యవస్థను గాడిలో పెట్టి అభివృద్ధి,సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్న ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు అని జిల్లా లో మచ్చలేని నాయకునిగా, క్రమశిక్షణకు మారుపేరు గాంచిన వ్యక్తిగా భట్టి విక్రమార్క అని ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతర కృషీవలుడని గత నాలుగు పర్యాయాలుగా నియోజక వర్గ ప్రజలు వారికి పట్టం కట్టారని అదే నిదర్శనం అని అన్నారు. జిల్లా లోని ముగ్గురు మంత్రులు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ,సంక్షమ పథకాలను ప్రవేశ పెడుతూ అన్ని వర్గాల ప్రజల ఆదరణ చూరగొంటున్నారని అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉన్నాయని ఎద్దేవ చేశారు. కబ్జాలకు, అక్రమ కేసులు బనాయించటానికి, అవినీతికి మారు పేరు మాజీ మంత్రి అజయ్ కుమార్ అని అన్నారు. అత్యంత అనుభవం కల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యక్తిగత రాజకీయాలకు తావివ్వకుండా అహర్నిశలు జిల్లా అభివృద్ధికి, వ్యవసాయ శాఖ మంత్రిగా రాష్ట్రం లో రైతులను రాజులు చేసే దిశగా రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలేకాక అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో,స్థానిక సంస్థల ఎన్నికలలో,మున్సిపల్ ఎన్నికల్లో విజ్ఞత గల ఖమ్మం ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని,రాబోవు ఎంపిటిసి,జెడ్పీటీసీ ఎన్నికలలో తగిన గుణపాఠం చెడానికి తయారుగా ఉన్నారని,అటువంటి మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆకాశంపై ఉమ్మి వేసిన చందంగా ఉంటుందని అన్నారు. జిల్లాలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంట కొనుగోలు చేసేందుకు కొన్ని కేంద్రాలు ఏర్పాటు చేశారని,దిగుబడి అధికంగా ఉన్న కారణంగా మార్కెట్ చైర్మన్ ల, ఆత్మకమిటీ చైర్మన్ ల ద్వారా సమాచారం తెప్పించుకొని జిల్లాలో అవసరం ఉన్నచోట కేంద్రాలను తెరవటానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ప్రతిపక్షాలు వారి మనుగడ కోసం అమాయక రైతులను ఉసికొల్పుతున్నారని,అటువంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తుందని తెలిపారు.జిల్లా లోని బ్లాక్,మండల,పట్టణ అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యసభ్యులకు పత్రికా ముఖంగా తెలిజేయునది రాబోవు జెడ్పిటిసి, ఎంపిటిసి,ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,శాసనసభ్యుల సలహా సూచనలతో మండలాలలో ,గ్రామాలలో ముఖ్య నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తద్వారా అభ్యర్థుల ఎంపిక జరపాలని, అన్ని వర్గాలను కలుపుకు పోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పార్టీ క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు.

# వేసవి వేళ రామ సహాయం

**- 44 గ్రామాల్లో తాగునీటి కష్టాలకు ఎంపీ రఘురాం రెడ్డి చెక్ - రూ.35 లక్షల నిధులతో ప్రజల దాహార్తి తీర్చేందుకు చర్యలు**

**- వారం రోజుల్లోనే పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: వేసవిలో భానుడు భగభగలాడుతుండటంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.35 లక్షలు మంజూరు చేస్తూ తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు.

**- దప్పిక తీర్చే 'ఎంపీ లాడ్స్'**

జిల్లాలోని సత్తుపల్లి, మధిర, వైరా, పాలేరు నియోజకవర్గాలోని 44 గ్రామాల్లో రూ.35,20,000 నిధులతో కొత్తగా చేతిపంపులను ఏర్పాటు చేయించనున్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నీటి సమస్య పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయగా ఇప్పటికే కొన్ని ప్రారంభమయ్యాయి. దీనివల్ల వృద్ధులు, మహిళలకు దూర ప్రాంతాల నుంచి నీళ్లు తెచ్చుకునే కష్టాలు తప్పనున్నాయి.

**- వారం రోజుల్లోనే పనులు పూర్తి కావాలి**

నిధుల అనుమతులు మంజూరైన నేపథ్యంలో పనులను పట్టాలెక్కించాలని ఎంపీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. తాగునీటి సమస్య తీవ్రతను గుర్తించి తక్షణమే నిధులు కేటాయించినందుకు స్థానిక సర్పంచ్ లు, ప్రజలు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


## స్వర్గీయ పట్లొల్ల ఇంద్రారెడ్డి వర్ధంతికి కౌకుంట్ల ఆయన సమాధి వద్ద నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



రాజేంద్రనగర్,ఏప్రిల్ 22 (నేటి శుభోదయ);స్వర్గీయ పట్లొల్ల ఇంద్రారెడ్డి వర్ధంతికి కౌకుంట్ల ఆయన సమాధి వద్ద నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు వెళ్ళే ముందు భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు నెక్నంపూర్ పాఠశాల వద్ద అతని ఆత్మ శాంతికై ఒక నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తామని,ప్రభుత్వ ఉద్యోగు లతో సమానంగా జీతాలు ఇస్తామని,కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని,రిటైర్మెంట్ ప్రయోజనాలను తక్షణం అందిస్తామని,ప్రైవేటీకరణకు పాల్పడ బోమని,డ్రైవర్లు,కండక్టర్ల నియామకాలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగినది.కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినను,ఇట్టి హామీలలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదు.అంతేకాక,మార్చి 13న సమ్మె చేస్తామని నోటీసు ఇచ్చినప్పటికీ నిన్నటి వరకు లేబర్ కమిషనర్ గానీ,ప్రభుత్వం గానీ చర్చలు ప్రారంభించేందుకు ముందుకు రాక పోవడం ప్రభుత్వం రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నది.ఇప్పుడు కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిశీలిస్తామని చెప్పడం కేవలం కాల యాపన చర్య మాత్రమే. ప్రజా ప్రణాళికలు లేవు, ఉద్యోగుల సంక్షేమంపై దృష్టి లేదు.గండిపేట ప్రాంతంలోని రోడ్డు రవాణా సంస్థ కార్పొరేషన్ ఉద్యోగు లందరికీ మణికొండ బీ.ఆర్.ఎస్ పార్టీ తన పూర్తి మద్దతును తెలియజేస్తూ,వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.తదనంతరం కౌకుంట్ల గ్రామానికి వెళ్లి స్వర్గీయ పట్లొల్ల ఇంద్రారెడ్డి సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాద్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,యాలాల కిరణ్, భాను చందర్,జైరామ్,షేక్ ఆరిఫ్ మొహమ్మద్,సుమనళిని,బాబు రావు,శ్రీనివాస్,శివ,తిరుపతి,నూకల మంజు,శ్యామలేట్ రేఖ,శ్రీను తది తరులు పాల్గొనడం జరిగినది.

## బాల్య వివాహాల నిర్మూలనకు చట్టాలపై అవగాహన అవసరం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య**



సంగారెడ్డి, ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ, పిల్లల హక్కులు, భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.పాక్సో చట్టం (గాజూగాహ్) ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని తెలిపారు.సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాల పట్ల మహిళలు, యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వృద్ధుల సంరక్షణ బాధ్యత కుటుంబ సభ్యులదేనని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. గ్రామస్థులందరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పేందుకు సహకరించాలని కోరారు.ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్ఇన్స్పెక్టర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మహిళల కోసం ప్రత్యేక భవనం పులిమామిడిలో అభివృద్ధి పనులకు వేగం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని.పులిమామిడి గ్రామంలో మహిళా అభివృద్ధికి మరో ముఖ్యమైన ముందడుగు పడింది.గ్రామంలో నిర్మాణంలో ఉన్న మహిళా సమాఖ్య భవనానికి సంబంధించి స్లాబ్ వేయింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామంలో మహిళల సాధికారతకు దోహదపడే కీలక కార్యక్రమంగా నిలిచింది.ఈ సందర్భంగా వార్డు మెంబర్ జల ప్రవీణ్ మాట్లాడుతూ,మహిళల అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.గ్రామ సర్పంచ్ చొరవతో ఈ భవన నిర్మాణం జరుగుతుండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.భవనం పూర్తయిన తర్వాత గ్రామ మహిళలకు సమావేశాలు,శిక్షణలు మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్, ఉప సర్పంచ్ పాపగల్ల రాములు,వార్డు సభ్యులు అలువల అనురాధ అశోక్,అనేగౌని రవి,గంగవరం మల్లేష్,బట్టు శ్రీవాణి మల్లేష్,యువనాయకుడు రెవెల్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.మహిళా సమాఖ్య భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామంలోని మహిళలకు మరింత సౌకర్యాలు,అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతులందరూ జూన్ 2వ తేదీలోపు రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఇబ్రహీంపట్నం మండల తహసీల్దార్ సునీత**



**ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఏప్రిల్ 22:ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని తహసిల్దార్ కార్యాలయములో గ్రామ పాలన అధికారులకు, పంచాయతీ సెక్రటరీలకు,మీసేవ కేంద్రాలకు సమావేశం ఏర్పాటు చేసి " ఫార్మర్ రిజిస్ట్రేషన్" గురించి అవగాహన కల్పించడం జరిగింది. రైతులందరూ జూన్ 2వ తేదీ లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా గ్రామ రైతులకు తెలియ చేయాలని సూచించడమైనది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ మీసేవ లో సైతం అందుబాటు లో ఉన్నందున, ఇట్టి అవకాశాన్ని రైతులందరూ వినియో గించుకునే విధ0గా గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని తహసిల్దార్ సునీత సూచించారు. రైతులందరూ జూన్ 2వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకొని కేంద్ర రాష్ట్ర పథకాల లబ్దికి అర్హులు కావాలని, సమీప మీసేవ వద్ద ఆధార్, ఓటిపి వచ్చే ఫోన్,భూమి పాస్ బుక్ వివరాలు తీసుకొని రావాలని వ్యవసాయ అధికారి కోరారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ సునీత,డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ వ్యవసాయ అధికారి విద్యాధరి, ఎ ఇ ఒ శ్రావణ్, సృజన, గ్రామ పాలన అధికారులు, పంచాయతీ సెక్రటరీ లు, మీసేవ సిబ్బంది పాల్గొన్నారు.**

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## మహిళలకు స్వయం ఉపాధి కొరకే కుట్టుమిషన్ కేంద్రాలు

**మహిళాభివృద్ధి శ్రీధర్ బాబు లక్ష్యం**

**మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్**



మంథని, ఏప్రిల్ -22, నేటిశుభోదయ :మంథని నియోజకవర్గ పరిధిలోని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కుట్టు మిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని గంగాపురి గ్రామంలో వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి తో కలిసి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రాంతాల్లోని మహిళలు ఉపాధి హామీ కోల్పోయిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్ బాబు మహిళల కొరకు ఈ పథకం ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో శిక్షణ పొందినవారికి రాబోయే రోజుల్లో చక్కటి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు కుట్టే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. మంథని మున్సిపల్ పరిధిలో మూడు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం అయిందని ఇందులో శిక్షణ తీసుకుంటున్నవారికి భోజన సౌకర్యంతో పాటు మధ్యాహ్నం టీ స్నాక్స్ కూడా అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, అలీప్ ఆధ్వర్యంలో మహిళల స్వాలంబన కొరకు ఈ పథకం ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సయేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మారుపాక నిహారిక, పోతరవేణి రజిత, ఎరుకల స్రవంతి, జంబోజు శ్రీమతి,అలెప్ డైరెక్టర్ రమాదేవి, ఎంఎస్ఎంఈ తెప్పెల రజిత, వి దేవిక, సిఓ లావణ్య, ఆర్పి లు శ్యామల, స్రవంతి, లక్ష్మీదేవి కే రజిత లు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న**



మంథని, ఏప్రిల్ -22, నేటిశుభోదయ :ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతును అగ్రభాగాన నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఖాన్ సాయిపేట్, వెంకటాపూర్, మల్లారం, స్వర్ణపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సంఘం కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్ని వర్గాల ప్రజలతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం దేశం గర్వించే రీతిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సర్పంచులు మెరుగు సురేష్, తోటపల్లి పోచయ్య, పొట్ల లక్ష్మి, గుమ్మడి సమ్మయ్య, నాయకులు ఎలిగేటి నరేష్, దొరగోర్ల స్వప్న, రెండ్ల స్రవంతి, కొండ మహేందర్, కుడుదుల సత్యనారాయణ, మహదేవ్, సంతోష్, కీర్తి సాయి, బెజ్జంకి చిన్న మల్లయ్య, మానేం రాజేందర్, లచ్చన్న, లింగయ్య, సుంకరి బాపు, పొట్ల రవి, కాశీపేట వెంకటస్వామి, రైతులు, ప్రజాప్రతినిధులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పదవులు మరియు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా

**కలబగూర్ దయాకర్ రెడ్డి,**



సంగారెడ్డి ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి :గౌరవనీయులు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కి,జిల్లా అధ్యక్షులు కి,మహోదయులు,నేను కలబగూర్ దయాకర్ రెడ్డి, సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర / జిల్లా స్థాయిలో నాకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించే అవకాశం లభించడం నా భాగ్యంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా పార్టీ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.పార్టీతో కలిసి పనిచేసిన కాలంలో అనేక అనుభవాలు సొంతం చేసుకున్నాను. కార్యకర్తలతో కలిసి ప్రజాసేవలో పాల్గొనడం నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది.అయితే, ఇటీవల కాలంలో సంస్థాగత విధానాల్లో కొన్ని మార్పులు, అలాగే సభ్యుల విధానాలు, చట్టాలు లేదా నిర్ణయాలను ఆమోద అనుకూలంగా మార్చుకోవడానికి నిర్ణయాధికారులైన చట్టసభ సభ్యులపై మరియు పార్టీ అగ్రనాయకులపై ఒత్తిడి తెచ్చే లాబీయింగ్ ధోరణులు గమనించాల్సి వచ్చింది. పారదర్శకతకు విరుద్ధంగా కనిపించే కొన్ని అంశాలు మరియు నిబంధనలను అతిక్రమించే చర్యలు, కష్టపడి పనిచేసే కార్యకర్తలను పలు ఇబ్బందులకు గురిచేసే విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో నా వ్యక్తిగత విలువలు, నమ్మకాలు మరియు క్రమశిక్షణతో పార్టీతో కొనసాగడం కష్టసాధ్యమవుతోంది. సభ్యులందరం సమష్టిగా ఉండి పార్టీ విలువలను కాపాడటం కూడా ఈ పరిస్థితుల్లో సవాలుగా మారింది.ప్రజాసేవను కొనసాగించాలనే సమష్టి దృక్పథంతో కొత్త దారిలో ముందుకు సాగాలని నేను నిర్ణయించుకున్నాను. ఈ నేపథ్యంలో, నేను నా రాష్ట్ర / జిల్లా పదవులతో పాటు భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నాను.ఈ నిర్ణయం పూర్తిగా నా వ్యక్తిగత ఆలోచనల ఆధారంగా తీసుకున్నదే. పార్టీ పట్ల నాకు ఎప్పటికీ గౌరవం మరియు అభిమానం ఉంటుంది. భారతీయ జనతా పార్టీ దేశ సేవలో మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. ఈ ప్రజాసేవను కానసాగించాలనే సమష్టికోణం ఈ సరికొత్త బాటలోకి పయనించాలని నిర్ణయించుకున్న కాబట్టి నా రాజీనామాను స్వచ్ఛందంగా ఆమోదించవలెనని వినయంగా అభ్యర్థిస్తున్నాను.ఇప్పటి వరకు నాతో కలిసి పనిచేసిన నాయకులు, కార్యకర్తలు మరియు మద్దతుదారులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.కాబట్టి, నా రాజీనామాను స్వచ్ఛందంగా ఆమోదించవలసిందిగా వినమ్రంగా అభ్యర్థిస్తున్నాను.ధన్యవాదాలు.భవదీయుడు,కలబగూర్ దయాకర్ రెడ్డి

## రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల సహకారంతో సూరయ్య పల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**. సైడ్ డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవంలో సర్పంచ్ నాగరాజు**



మంథని, ఏప్రిల్-22, నేటి శుభోదయ: మంథని మండలం సూరయ్య పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మేరీ మీడియా స్కూల్ ఎదురుగా నిర్మిస్తున్న సైడ్ డ్రైనేజ్ కు బుధవారం గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో డిఎంఎఫ్టీ నిధుల నుండి రూ. 10 లక్షలతో నిధులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామ ప్రజలకు తెలిపారు. సురయ్యపల్లి గ్రామం అంటే అభివృద్ధికి చిరునామాగా తీర్చి దిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చారని, అభివృద్ధి లక్ష్యంగా గ్రామ సర్పంచులు ఉండాలని శ్రీధర్ బాబు పిలుపునివ్వడం ఎంతో సంతోషకరమని అన్నారు. శ్రీను బాబు గ్రామం పై ప్రత్యేక దృష్టిని సారించారని అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అరెల్లి సుచీత వరుణ్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆకుల కిరణ్, వార్డు సభ్యులు జంజర్ల అమరేందర్, రావుల బానమ్మ నగేష్, ఆర్ల క్రాంతి, ఆకుల సందీప్, సుంకరి శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంజర్ల రాజు, ఆర్ల లింగయ్య, జంజర్ల మల్లేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్ర విజయ్, ఎరుకల సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా

### ఖమ్మం నిలిచేలా చర్యలు

**- విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్**

**- రోడ్లు, డ్రైనేజీ, కాలనీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: విస్తృత రోడ్లు, 24 గంటల త్రాగునీరు, విద్యుత్ తో, శాంతియుత వాతావరణంతో పరిశుభ్రమైన నగరంగా ఆదర్శంగా ఖమ్మం నిలిచేలా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.బుధవారం ఖమ్మం నగర కార్పొరేషన్ ఆర్టీఓ కార్యాలయం వద్ద కోటి 46 లక్షల రూపాయల వ్యయంతో ఆర్టీఓ ఆఫీస్ నుంచి బైపాస్ రోడ్డు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులు, విజయనగర కాలనీలో 50.85 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని విస్తృత రహదారులు, 24 గంటల తాగునీటి సరఫరా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంతో పాటు పరిశుభ్రమైన నగరంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర మున్సిపాలిటీలు ఖమ్మాన్ని ఆదర్శంగా తీసుకునేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి దేవుడు తగిన శక్తి ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. త్వరలో ఖమ్మంకు రింగ్ రోడ్ ఏర్పాటు కానుందని, ట్రాఫిక్ సమస్యలు త్వరలో పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టి ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ తుమ్మల అంటేనే అభివృద్ధి అని, ఖమ్మం నగరాన్ని నాలుగు వైపులా సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా మంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా ప్రతి డివిజన్‌కు నిధులు కేటాయిస్తూ సమాన అభివృద్ధిని సాధిస్తున్నామని చెప్పారు. నగరంలో రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మంత్రి ఎవరినీ నొప్పించకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యూజీడీ పనులు జరుగుతున్నాయని, వెలుగు మట్ల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన పర్యావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, కేబుల్ బ్రిడ్జి, మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు కూడా జరుగుతున్నాయని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఖమ్మం నగరం ఆదర్శ నగరంగా మారుతుందని, మంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ నేడు రూ.50.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, ఆర్టీఓ ఆఫీస్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మంత్రి మార్గదర్శకత్వంలో నగర పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రధాన రహదారుల విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అన్ని డివిజన్లలో రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన నాయకుడు కేసీఆర్

**ప్రెస్‌మీట్‌లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని / కాటారం, ఏప్రిల్ -22, నేటిశుభోదయ:ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణాకు వ్యతిరేకంగా ఆనాటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి నీ వల్లెంకుంటకు తీసుకువచ్చి తెలంగాణ వాదాన్ని అణిచివేయాలని చూసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఈనాడు తెలంగాణ ఉద్యమనేత మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టించడానికే కాటారం మండలంలో మీటింగ్ పెట్టి సీఎం రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నస్తూరిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో నిర్వహించిన మీటింగ్ కాటారం మండలాన్నే అపవిత్రం చేసిందన్నారు. రేవంత్‌రెడ్డి గొంతెత్తి మాట్లాడితే గొప్పగా అనుకుంటున్నాడేమో గానీ ఆయన మాటలు విని సమాజమంతా అసహించుకుందని అన్నారు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని మర్చిపోయి మురికినోటితో నోటికచ్చినట్లు మాట్లాడాడని, ఒక మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌ను చెట్టుకు కట్టేసి కొడుతామంటాడా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి బుద్ది లేకుండా మట్లాడుతుంటే పక్కనే బుద్ది ఉన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల నిలువరించాలి కదా అన్నారు. అంటే కావాలనే కేసీఆర్‌ను తిట్టించడం కోసమే ఇక్కడ మీటింగ్ పెట్టించాడని అర్థం అవుతుందన్నారు. ఆనాడు పీవీ నర్సింహారావు నాలుగు సార్లు మంథనికి ప్రాతినిధ్యం వహించారని, ఆయనకు ఓట్లు వేసి గెలిపించుకున్న గడ్డ మంథని అని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిందని గొప్పలు చెప్పుకుంటున్నారని, ఆరు గ్యారెంటీలు, 420హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సీడీల గురించి చెప్పి భుజాలు చరుసుకుంటున్నారని, ఇచ్చిన హామీలెన్నీ అనే విషయాన్ని ఎందుకు చెప్పడం లేదన్నారు. మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ రాసిన గ్యారెంటీ కార్డులో నాలుగే ఉన్నయా అని ప్రశ్నించారు. అందులో మహిళలకు 2500, రైతులకు 15వేలు, కౌలు రైతులకు ఇస్తమన్నవి ఏవీ అని ప్రశ్నించారు. పింఛన్‌లు పెంచకుండా, యువ వికాసం అమలు చేయకుండా గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మూడేళ్లకు 3వేల ఇండ్లు మంజూరీ చేసిండ్లవి అవి కూడా ఎన్నికలు వచ్చిన సమయంలోనే ఓట్ల కోసం ఇచ్చారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన నాయకుడు కేసీఆర్‌ని చెట్టుకు కట్టేసి కొడుతా అంటారా , చిన్నా పెద్దా అనే తేడా లేకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. ఆనాడు వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేస్తమని తొమ్మిదివందల రోజులైనా అమలు చేయకపోవడం చేతకాని తనానికి నిదర్శనమన్నారు.సీమాంధ్రుల చెప్పులు మోసిన రేవంత్‌రెడ్డి ఆనాడు ఉద్యమకారులను తుపాకులతో బెదిరించిన విషయం ఇంకా ప్రజలు మర్చిపోలేదన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని ఇక పనికిరాదని మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి నిన్న అదే కాళేశ్వరం మీదుగా కాన్వాయ్‌లో ఎలా వెళ్లావని ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి ఒక ప్రాంతంలో జరిగే మీటింగ్ వస్తున్నాడంటే ఆ ప్రాంత అభివృద్దికి నిధులు కేటాయించడమో, ఏదైనా పరిశ్రమను తీసుకురావడమో జరుగుతుంది కానీ ఇక్కడ మాత్రం కేవలం కేసీఆర్‌ను తిట్టాలనే ఆలోచనతోనే మిటింగ్ పెట్టారన్నారు. నియోజకవర్గంలో అనేక వనరులు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకుని పరిశ్రమనో, ఫ్యాక్టరీనో తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకశాలు కల్పించాలని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. 40ఏండ్లుగా దుద్దిళ్ల కుటుంబానికి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే ఏ ఒక్కరికి మేలు చేయకపోగా వేలకోట్ల రూపాయలు సంపాధించుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈనాడు చిన్నకాళేశ్వరం పూర్తి చేస్తామని సీఎం మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఆనాడు తమ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తామని మంథని ఎమ్మెల్యే మాట్లాడాడని, అంటే ప్రజలను చిన్న కాళేశ్వరం పేరుతో మరోసారి మోసం చేశాడని అర్థం అవుతుందన్నారు. ఆరెంద మానేరుపై వంతెనకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడని, ఆ పనులు ఎన్నడు మొదలు పెడుతారో అర్థం కావడం లేదన్నారు. డిసెంబర్ 04న మంథని గోదావరినదిపై వంతెనకు శిలాఫలకం వేశాడని, కానీ రెండున్నర ఏండ్ల క్రితమే వంతెనకు జీఓ వచ్చిందని, శిలాఫలకం వేసి ఏడాది కాబోతుందని ఇప్పటి వరకు పనులు ముందుకు సాగడంలేదన్నారు. కేవలం అభివృద్ది పనులు కాగితాలకే పరిమితం చేస్తారని, అబద్దాలతోనే అధికారం నడిపిస్తారని ఆయన ఎద్దేవా చేశారు.

ఆనాడు కేసీఆర్ తెలంగాణాను సాధించకపోతే ఈనాడు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా దుద్దిళ్ల శ్రీధర్ మంత్రిగా ఉండేవాడా అని ప్రశ్నించారు. మీ మాటలు, మీ అబ్దాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, రేవంత్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌లను చింతబరిగెలతో కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

# వేగవంతంగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి

**- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీతారామ ద్వారా గోదావరి సాగునీరు సరఫరా - యాతాలకుంట టన్నెల్ పనులను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లలతో కలిసి పరిశీలించి, అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల**




ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: సీతారామ ఎత్తిపోతల పథకం యాతాలకుంట టన్నెల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాల జిల్లా కలెక్టర్ లు అనుదీప్ దురిశెట్టి, అంకిత్ లతో కలిసి మంత్రి తుమ్మల విస్తృతంగా పర్యటించారు. సత్తుపల్లి మండలంలో సీతారామ ప్రాజెక్టు క్రింద నిర్మిస్తున్న యాతలకుంట టన్నెల్ నిర్మాణ పనులను పరిశీలించి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ లు అశ్వారావుపేట ఎమ్మెల్యే లు జారె ఆదినారాయణ లతో కలిసి, సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో భాగమైన సత్తుపల్లి ట్రంక్ కాలువ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి సత్తుపల్లి ఆయకట్టుకు గోదావరి జలాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా మెయిన్ కెనాల్, 3 పంప్ హౌస్ లు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించు కున్నామన్నారు. సత్తుపల్లి మండలంలోని యాతలకుంట టర్మినల్‌కు సంబంధించిన మొత్తం 1.78 కిలోమీటర్ల పనుల్లో చివరి 30 మీటర్ల పనులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని 15 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. గోదావరి లో వరదలు వచ్చేలోపు టర్మినల్ ఎగువ భాగంలోని స్ట్రక్చర్ నంబర్లు 5 నుంచి 10 వరకు ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మే నెలాఖరులోగా అసంపూర్తిగా ఉన్న అన్ని స్ట్రక్చర్ల పనులను పూర్తి చేయాలని, వర్షాకాలానికి ముందే టన్నెల్ ఎగువ భాగంలో ఉన్న ఆరు స్ట్రక్చర్ల నిర్మాణాన్ని అందువబాటులోకి తీసురావాలని సూచించారు.సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా సుమారు 43 కిలోమీటర్ల పొడవున 1.46 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనులు చేపట్టిందన్నారు. మొత్తం రూ.700 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల్లో ఇప్పటివరకు సుమారు రూ.600 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు.ఇంకా మిగిలిన భూసేకరణకు అవసరమైన నిధులు పూర్తిగా మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కోర్టు కేసులు లేదా భూసంబంధిత సమస్యల కారణంగా ఎక్కడైనా పనులు ఆలస్యమైతే వెంటనే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. చిన్న, చిన్న భూ సమస్యల కారణంగా పనులు నిలిచిపోవడం సమంజసం కాదని, రైతులతో చర్చించి సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలను సమయానికి తెలియజేయకుండా పనులు నిలిపివేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.భూసేకరణలో కొన్ని సమస్యలు, అవసరమైన అనుమతులు ఇంకా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కోర్టు కేసుల కారణంగా మరో ఒక కిలోమీటర్ కాలువ పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఆయకట్టు ఖమ్మం జిల్లా పరిధిలో ఉండగా, నిర్మాణ పనులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో కొనసాగుతున్నందున ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అటవీ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఒక్క కిలోమీటర్ పనుల కోసం వేల కోట్ల వ్యయం జరుగుతున్న ఈ ప్రాజెక్టులో చిన్న కారణాల వల్ల పనులు నిలిచిపోవడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. ఏ సమస్య వచ్చినా వెంటనే జిల్లా కలెక్టర్లు లేదా ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. యాతాలకుంట టన్నెల్ నిర్మాణంపై గత ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్ణయం తీసుకుని కేవలం రెండు సంవత్సరాల్లో టన్నెల్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రత్యేక దృష్టి పెట్టి అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి రాత్రింబవళ్లు పని చేసి ఈ సీజన్‌లోనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాజీవ్ కాలువ స్టెబిలైజేషన్ ద్వారా ఇప్పటికే సుమారు 1.35 లక్షల ఎకరాలకు నీరు అందించామని మంత్రి తెలిపారు. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ జలాలు అందకపోయినా వైరా ఆయకట్టు, తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాలకు గోదావరి జలాలను మళ్లించే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా సత్తుపల్లి ట్రంక్ కాలువ ద్వారా వేంసూరు, దమ్మపేట మండలాలకు కూడా నీరు అందించే అవకాశముందని అన్నారు. నాలుగో పంప్ హౌస్ పనులు పూర్తి అయితే వచ్చే సంవత్సరం అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు గోదావరి జలాలు అందించ వచ్చని తెలిపారు. దీంతో మొత్తం 110 కిలోమీటర్ల మేర కాలువ వ్యవస్థ పూర్తవుతుందని, మెయిన్ కాలువతో పాటు మూడు పంప్ హౌస్‌లను వినియోగించి గోదావరి జలాలను ఉభయ జిల్లాల్లోని 8 నియోజకవర్గాలకు సరఫరా చేసే అవకాశం కలుగుతుందని అన్నారు.పాలేరు ప్రాంతానికి గోదావరి జలాలు చేరాలంటే జూలూరుపాడు టన్నెల్ పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా ఉభయ జిల్లాల్లోని మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించడమే కాకుండా మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేసి పినపాక నియోజక వర్గంలో 16,500 ఎకరాలకు నీరు అందించే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తేనే ప్రాజెక్ట్‌ను నిర్దేశిత కాలంలో పూర్తి చేసి ఉభయ జిల్లాలను సస్యశ్యామలంగా మార్చగలమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, మట్టా దయానంద్, ప్రజా ప్రతినిధులు, ఉభయ జిల్లాల ఇంజనీరింగ్, ఇరిగేషన్, పోలీస్, ఫారెస్ట్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల న్యాయమైన పోరాటానికి బిజెపి సంపూర్ణ మద్దతు వనంపల్లి శ్రవణ్



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో వద్ద కార్మికులకు మద్దతుగా వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున మద్దతు పలికి.. కార్మికుల డిమాండ్ల వెంటనే పరిష్కరించాలని తెలియజేస్తూ...ముఖ్య అంశాలు:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టీజీఎస్ఆర్టిసి ) కార్మికులు తమ హక్కుల సాధన కోసం చేపట్టిన సమ్మెకు బిజెపి నాయకులు ఘనంగా మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, గిరిజన మోర్చా సీనియర్ నాయకులు పాండు నాయక్, బూత్ ప్రధాన కార్యదర్శి సందుల గణేష్ మరియు యువ నాయకులు ఏపూరి నాని ధర్నాలో పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు.నాయకుల ప్రసంగం:ఈ సందర్భంగా వనంపల్లి శ్రవణ్ మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశామని చెబుతున్నా, నేటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. గిరిజన నాయకులు పాండు నాయక్ మాట్లాడుతూ, కార్మికుల కష్టార్జితాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లు (ప్రభుత్వం ముందున్నవి):ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వం ముందు ఉంచిన సుమారు 30 డిమాండ్లలో కొన్ని అతిముఖ్యమైన అంశాలు ఇవే: 1. పిఆర్సి ( పి ఆర్ సి ) అమలు: 2017 మరియు 2021కి సంబంధించిన పెండింగ్ వేతన సవరణలను తక్షణమే అమలు చేయాలి. 2. బకాయిల చెల్లింపు: గత సమ్మె కాలం నాటి వేతనాలు మరియు పెండింగ్ ఉన్న డీఏ ( డి ఎ ) బకాయిలను విడుదల చేయాలి. 3. ఉద్యోగ భద్రత: సంస్థలో పని చేస్తున్న సిబ్బందిపై అనవసరమైన క్రమశిక్షణ చర్యలు, వేధింపులు ఆపాలి. 4. కొత్త బస్సుల కొనుగోలు:ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వమే నిధులు కేటాయించి కొత్త బస్సులను కొనుగోలు చేయాలి. 5. రిటైర్మెంట్ బెనిఫిట్స్:పదవీ విరమణ చేసిన కార్మికులకు సెటిల్మెంట్ సొమ్మును వెంటనే చెల్లించాలి. 6.సిబ్బంది నియామకం: ఖాళీగా ఉన్న డ్రైవర్, కండక్టర్ మరియు మెకానిక్ పోస్టులను భర్తీ చేయాలి. 7. సంక్షేమ పథకాలు: కార్మికుల పిల్లలకు విద్యా సౌకర్యాలు మరియు మెరుగైన వైద్య సేవలు అందించాలి. 8.ప్రైవేటీకరణ నిలిపివేత: సంస్థలోని లాభదాయకమైన రూట్లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలను ఆపాలి.ముగింపు:"కార్మికుల చెమట చుక్కతో నడిచే ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి, కార్మికులతో చర్చలు జరిపి వారి 30 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతాం" అని నాయకులు హెచ్చరించారు.

## పులిమామిడి గ్రామంలో అంగన్వాడీ విద్యార్థులకు వీడ్కోలు వేడుక



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని..పులిమామిడి గ్రామంలోని అంగన్వాడీ పాఠశాలలో ఈరోజు ఫేర్‌వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్,ఉప సర్పంచ్ పాపగాళ్ళ రాములు,వార్డ్ మెంబర్లు గంగవరం మల్లేష్, బట్టు శ్రీవాణి మల్లేష్ పాల్గొన్నారు.అంగన్వాడీ టీచర్ సౌభాగ్యతో పాటు పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొని తమ భావాలను వ్యక్తపరిచారు.విద్యార్థులు చేసిన ప్రసంగాలు,సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

## ప్రజా పాలన పురోగతి ప్రణాళికలో యాచకుల సర్వే నివేదిక




రాజేంద్రనగర్,ఏప్రిల్22(నేటి శుభోదయ):ప్రజా పాలన పురోగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ పరిధిలోని ఆరాంఘర్ జంక్షన్ వద్ద గ్రేస్ ఎన్జీఓ ఆధ్వర్యంలో యాచకులు,షెల్టర్ లెస్ వ్యక్తుల సర్వే నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు,లా అండ్ ఆర్డర్ పోలీసులు,యూసీడీ సిబ్బంది కలిసి పాల్గొన్నారు.సర్వేలో మొత్తం 8 మందిని గుర్తించి షెల్టర్ హోంకు తరలించడం జరిగింది.మిగతా వ్యక్తులను వారి స్వస్థలాలకు పంపించే చర్యలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రాస్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి,డీఓ స్వాతి,సీఓ లక్ష్మణ్,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ సీఐ,వెంకటేష్ (కేర్ టేకర్)తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా నిరాశ్రయుల సంక్షేమానికి,యాచకత్వ నిర్మూలనకు కీలకమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం 59వ డివిజన్ దానవాయిగూడెం కి చెందిన 13 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో ఖమ్మం టౌన్ జనరల్ సెక్రటరీ చల్లా కృష్ణ చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పొంగులేటి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 59 వ డివిజన్ దానవాయిగూడెం గ్రామం నుండి కళ్యాణి లక్ష్మి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు చల్లా కృష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి న కాయకల్ప ఎక్షనరల్ అసైన్మెంట్ టీం

డాక్టర్ రఘు పూజారి



అశ్వరావుపేట ఏప్రిల్ 22 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాల ను బుధవారం కాయకల్ప ఎక్స్ ర్నల్ అసెస్మెంట్ టీం డాక్టర్ రఘు పూజారి, డాక్టర్ జోత్స్న మరియు వారి బృందం సందర్శించారు. హా స్పటల్లో పేషెంట్స్ కు అందుతున్న పలు సౌకర్యాలు, వ్యాక్సినేషన్ కి సంబంధించిన వివరాలు. ల్యాబ్, నర్సింగ్ సేవలు, మెడికల్ రికార్డ్స్, డాక్టర్స్ పనితీరు,జనరల్ మరియు పీడియాట్రిక్ వార్డ్,డెంటల్ సర్వీసె స్, లేబర్ రూమ్ మరియు ఆపరే షన్ థియేటర్, పోస్టుమార్టం, డ యాలసిస్ సౌకర్యాలు మొదలైన అన్ని రికార్డ్స్ చెక్ చేసి మరియు పేషెంట్ నుండి ఫీడ్బ్యాక్ తీసుకు న్నారు. ఒక 30 పడకల ఆసుపత్రి లో పేషెంట్స్ కి అందుతున్న స్పెష లిస్ట్ సేవలు,డయాలసిస్ మరియు సర్జరీ సేవలపట్ల డాక్టర్స్ మరియు నర్సింగ్ ఆఫీసర్స్ సేవల పట్ల రికా ర్డ్స్ నిశితంగా పరిశీలించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. భవి ష్య త్తులో అశ్వారావుపేట హాస్పిటల్ కాయకల్ప అవార్డు తోని సరిపెట్టు కోకుండా ముస్కాన్ అవార్డ్ మరి యు ఎంక్వైష్ అవార్డు కూడా అం దుకోవాలని ఆకాంక్షించారు. ఆసు పత్రి ఆవరణలో వున్న ఏకో ఫ్రెండ్లీ మొక్కలు చూసి హర్షం వ్యక్తం చేశా రు. శానిటేషన్ సేవలను అభినదిం చారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ ఎస్ రవి బాబు, మెడికల్ సూపర డెంట్ డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ హర్షవర్ధన్ పలువురు స్పెషలిస్ట్ డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పు రాజకీయ ఆరోపణలకు చెక్

డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ 22ఏప్రిల్ నేటి శుభోదయ: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బతీయాలని చేసిన ప్రయత్నాలు ఈ తీర్పుతో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవినీతి ఆరోపణలు చేయడం రాజకీయ కక్షసాధింపు చర్యలలో భాగమని ఈ తీర్పుతో స్పష్టమైందని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టును వివాదాల్లోకి లాగడం ప్రజలకు నష్టం కలిగించిందని విమర్శించారు. రెండున్నర సంవత్సరాల విలువైన సమయాన్ని వృథా చేసిన ప్రభుత్వ వైఖరి రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే సంవత్సరం సూపర్ ఎల్‌నినో కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాజకీయ కుట్రలను పక్కన పెట్టి కుంగిన రెండు పిల్లర్లను వెంటనే మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం తెలంగాణకు ప్రాణాధారమని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రాజెక్టును రక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు.

## గుంటి మాధవ్ సాగర్ కూతురి వివాహ వేడుకల్లో సంగీత్ వేడుకల్లో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి



రాజేంద్రనగర్,ఏప్రిల్22(నేటి శుభోదయ):గుంటి మాధవ్ సాగర్ కూతురి వివాహ వేడుకల్లో సంగీత్ వేడుకల్లో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,నాయకులు బీరప్ప,ప్రవీణ్,రాజేష్,ఉప్పల శ్రీనివాస్,సంతోష్ వెంకటేష్ ముఖ్య తిధులు పాల్గొన్నారు

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం స్థానిక నాయకులు కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



కొండాపూర్ మండలం మల్లెపల్లి ఏప్రిల్ 22 నేటి శుభోదయ ప్రతినిధి: మల్లేపల్లి గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం ఘనంగా జరిగింది. ఈ ప్లాంట్‌ను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్థానిక నాయకులు కలిసి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాండురంగం (ఎక్స్ జెడ్పిటిసి), విట్టల్ మండల్ పార్టీ అధ్యక్షుడు జగదీష్ సర్పంచ్ దేశ్పాండే మానయ్య, మాజీ సర్పంచ్ రామకృష్ణ, రాజిరెడ్డి, శ్రీనివాస్, రాజు, లింగారెడ్డి, ప్రకాష్ (ఎక్స్ సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం టీఎన్జీఓల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగ ఎన్నిక



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో. టీఎన్జీవోఎస్ మహేశ్వరం తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం మహేశ్వరం మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించగా, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎన్జీవోఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ గారి ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి పి. ఈశ్వర్ ఆధ్వర్యంలో, జిల్లా హడ్ హాక్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, రంగయ్య, యశ్వంత్‌ల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా టీ . శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ . గౌస్, కోశాధికారిగా అమృత వర్షిణి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎండీ . జావిద్, పి. రాజు, నవీన్, జాయింట్ సెక్రటరీలుగా అఫ్సీమా బేగం, నరేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీరామ్, సుధాకర్, పబ్లిసిటీ సెక్రటరీగా పరమేష్, ఈసీ సభ్యులుగా పద్మ, కవితలను ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగులు రాజు, ఓం ప్రకాష్‌తో పాటు పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.


## మనాలి ఎన్.సి.సి క్యాంప్ కి ఎంపికైన దరిపల్లి విద్యార్థి

- ఘనంగా వీడ్కోలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్ ఇంజనీరింగ్, ఎంబీఏ) కళాశాలలో ఎన్.సి.సి విభాగానికి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థి వరుణ్ త్రిలోక్ నేషనల్ ట్రెక్కింగ్ క్యాంప్ (మనాలి) కు ఎంపిక కావడంతో కళాశాల యాజమాన్యం, ఎన్.సి.సి అధ్యాపకులు ఘనంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత, కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ 10 రోజుల పాటు జరిగే ట్రైనింగ్ కోసం 11(టి) బెటాలియన్ ఖమ్మం నుంచి సెలెక్ట్ అయిన ఐదుగురిలో ఒకరు దరిపల్లి విద్యార్థి కావటం కళాశాలకి గర్వ కారణం అని, తమ కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో నిలుస్తుండడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎన్.సి.సి క్యాంపులు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్చార్జ్ చైతన్య, ఎన్.సి.సి కేర్ టేకర్, ఏవో చిరంజీవి, వివిధ విభాగాల అధిపతులు ప్రవీణ్ కుమార్, మానస, సద్దాఫ్, శ్రీను, రవి కుమార్, శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది ప్రసన్నలక్ష్మీ, రేహమతి, రామయ్య, కళాశాల ఎన్.సి.సి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వరుణ్ త్రిలోక్ విద్యార్థి నీ ఘనంగా సెండాఫ్ చేశారు.


## ప్రధాన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం చిన్నంబావి మండల టిఆర్ఎస్ నాయకులు



వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం అయ్యవారిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బచ్చలకూర స్వామినాథ్ ని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ జయ గౌడ్ సంపంగి మద్దిలేటి సంకటి మద్దిలేటి ఉగ్ర నరసింహ మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య తో పాటు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేని దని. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని బీఆర్ఎస్ సీనియర్ అన్నారు. పదవీ విరమణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ మాట్లాడుతూ.. వీధి నిర్వహణలో భాగంగా అయ్యవారి పల్లి గ్రామంలో ప్రధాన ఉపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు. గ్రామస్తుల మన్ననలు పొందారని కొనియాడారు.విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు. అన్నారు. అంకితభావంతో పనిచేసిన బచ్చలకూర స్వామినాథ్ ని ఆదర్శంగా తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయ గౌడు తగరం బాలకిష్టి గోపాల్ జయ రాములు శివకృష్ణ నాగరాజు విష్ణు సింకిశాల పాండు అపోలో కృష్ణ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయాలకు అతీతంగా హిందూ సమ్మేళనాలు సంఘటిత శక్తి అవసరం

: స్వామీజీ పిలుపు




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 22:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో..రాజకీయ పార్టీలకు అతీతంగా హిందువులు సంఘటితం కావాలని అంబాత్రయ క్షేత్ర వ్యవస్థాపకులు డాక్టర్ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ, దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అమీర్‌పేట్‌లో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందువుల అస్తిత్వం మరియు సనాతన ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. హిందువులు ఏ రాజకీయ పార్టీలో ఉన్నా, తమ సమాజానికి అన్యాయం జరిగితే ఆ పార్టీలకు దూరంగా ఉండాలని సూచించారు.దేశభక్తి పెంపొందించడానికి, సామాజిక సమరసతను బలపరచడానికి హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన హింసాత్మక ఘటనలను ప్రస్తావిస్తూ, మత ఆధారంగా జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు.మధ్యయుగాల్లో విదేశీ దురాక్రమణదారులు కులాల పేరుతో హిందువులను విభజించారని పేర్కొంటూ, ఇకపై కుల భేదాలను పక్కన పెట్టి ఇంట్లో కులం బయట హిందుత్వం అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హిందువులందరిలో సామాజిక సమరసత, పరస్పర గౌరవం పెరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ మహిళా వక్త పద్మజా భగవత్, సీబీఆర్ ప్రసాద్, బల్వంత్ రెడ్డి, బసవ పాపయ్య గౌడ్, హిందూ సమ్మేళనం అధ్యక్షులు కేజే శివరాజ్, ప్రధాన కార్యదర్శి కాసుల అనంతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## దరిపల్లి లో ఘనంగా ధరిత్రీ దినోత్సవం



ఖమ్మం, నేటి శుభోదయ ::: దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (పాలిటెక్నిక్, బీటెక్ ఇంజనీరింగ్ ఎంబీఏ) కళాశాలలో "ధరిత్రీ దినోత్సవం "ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి విద్యాసంస్థల అధినేత, కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరియు మన భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యం, అరణ్య వినాశనం, వాతావరణ మార్పులు వంటి సమస్యలు భవిష్యత్తు తరాలకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి సంరక్షణ, శక్తి ఆదా వంటి చిన్నచిన్న చర్యల ద్వారా పెద్ద మార్పును తీసుకురాగలమని సూచించారు. విద్యార్థులు తమ దైనందిన జీవితంలో పర్యావరణానికి హాని కలిగించని అలవాట్లను అలవరచుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతి మొక్కను ఒక బాధ్యతగా తీసుకుని వాటిని సంరక్షించాలని, భవిష్యత్తులో ఇవే మనకు ఆక్సిజన్, నీడ, జీవనాధారంగా నిలుస్తాయని తెలియజేశారు. అదనంగా "గ్రీన్ క్యాంపస్" లక్ష్యంతో కళాశాల ప్రాంగణాన్ని మరింత హరితంగా మార్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే నినాదాలు, చిన్న చర్చలు కూడా నిర్వహించ బడినాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, అకాడమిక్ ఇన్చార్జ్ చైతన్య, ఎన్.సి.సి కేర్ టేకర్, ఏవో చిరంజీవి, వివిధ విభాగాల అధిపతులు ప్రవీణ్ కుమార్, మానస, శ్రీను, రవి కుమార్, బోధనేతర సిబ్బంది ప్రసన్నలక్ష్మీ, రేహమతి, రామయ్య, కళాశాల, ఎన్.సి.సి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ధరిత్రీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## వనస్థలిపురంలో విధాతా సొసైటీ ఆధ్వర్యంలో
# "హెయిర్ స్టైల్ నైపుణ్య శిక్షణ

:విధాత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీలత.



వనస్థలిపురం,ఏప్రిల్ 22(నేటి శుభోదయ):ప్రస్తుత కాలంలో స్వయం ఉపాధి అనేది ప్రతి మహిళకు ఎంతో అవసరమైన అంశం.అందులోనూ బ్యూటీషియన్ రంగం మహిళలకు తమ ప్రతిభను చూపించుకునే,ఆదాయం సంపాదించుకునే ఉత్తమ అవకాశం.ఈ దిశగా విధాతా స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో వనస్థలిపురం లో హెయిర్ స్టైల్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో 35 మంది మహిళలు పాల్గొన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళలకు హెయిర్ కట్టింగ్ టెక్నిక్స్,బ్రైడల్ హెయిర్ స్టైల్స్,పార్టీ హెయిర్ డిజైన్స్,అలాగే హెయిర్ స్పా,హెయిర్ కేర్,ప్రోడక్ట్ వినియోగం వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడిందన్నారు.ఈ కార్యక్రమం విధాత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు శ్రీలత నేతృత్వంలో నిర్వహించడం జరిగింది.మరిన్ని వివరాలు లేదా పాల్గొనడానికి:9542366556 ఫోన్ నెంబర్లు సంప్రదించగలరు అని మనవి.



## ప్రజా రవాణా వ్యవస్థకు నష్టం కలిగిస్తే తీవ్రమైన చర్యలు

– ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన పడాల్సిన అవసరం లేదు పూర్తి రక్షణ కల్పిస్తాం

: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం, నేటి శుభోదయ ::: టీజీఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో ప్రభుత్వ, ప్రవేటు ఆస్తులకు, ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) నష్టం కలిగించడం తీవ్రమైన నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన, భయపడాల్సిన అవసరం లేదని, పోలీసులు పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు. అదేవిదంగా బస్సులకు, ప్రభుత్వ అస్తులకు నష్టం కలిగించడం, ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సమ్మె పేరుతో బస్సులపై రాళ్లు రువ్వడం, వాటిని ధ్వంసం చేయడం వంటి ఘటనలపై పోలీస్ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.

## ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు బిఆర్ఎస్ సంఘీభావం

కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద రాజ్యమేలుతోంది వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, 22 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ: ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్సు డిపో వద్ద సమ్మె నిర్వహిస్తున్న ఆర్టీసీ కార్మికులకు ఆయన బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని, వేతన సవరణ చేస్తామని మరియు రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ అందిస్తామని రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కారని, మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు) ద్వారా కార్మికులు కెపాసిటీకి మించి ప్రయాణికులను చేరవేస్తూ ఒత్తిడికి గురవుతున్నారని, అయినా ప్రభుత్వం వారి శ్రమను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గారు చర్చల పేరుతో కాలయాపన చేశారే తప్ప కార్మికులకు చేసిందేమీ లేదని, ఇది ఆర్టీసీ కార్మికులను నమ్మించి మోసం చేయడమేనని విమర్శించారు. సమ్మెను నీరుగార్చడానికి ప్రభుత్వం ప్రైవేట్ బస్సులను నడపడం మానుకోవాలని, అనుభవం లేని డ్రైవర్ల వల్ల ప్రమాదాలు జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ బస్సు యాజమాన్యాలు కూడా సమ్మెకు సహకరించాలని కోరారు. ప్రయాణికుల జీవితాల్లో వెలుగులు నింపే ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో ఈ రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వం చీకట్లు నింపుతోంది. బిఆర్ఎస్ పార్టీ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎం.సి. రాజమౌళి, మాదాసు శ్రీనివాస్, నవాజ్ మీరా, కౌన్సిలర్లు బొగ్గుల స్వప్న సురేష్, మన్నే రూప వెంకటేష్, కప్పు మమత పోచయ్య, కనకసేన, కోట బాబు, అత్తిలి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, పంగా మల్లేశం, మంగమ్మ రామచంద్రం, కృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, రహీం, మల్లేశం, బాలమణి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల దేవేందర్, పుల్ల బీరయ్య, ఉమర్, హనుమంత్ రెడ్డి, స్వామి చారి, శివ, పెద్ద సంఖ్యలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

## నగరంలోని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు – చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్ మరమ్మత్తులకు చర్యలు చేపట్టండి




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం నగరంలోని చర్చికాంపౌండ్, ప్రకాష్ నగర్ ఓవర్ బ్రిడ్జ్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్‌ల ప్రస్తుత పరిస్థితి, మరమ్మత్తుల అవసరం, ట్రాఫిక్ సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. చర్చికాంపౌండ్ ఓవర్ బ్రిడ్జ్‌పై ప్రయాణించే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. బ్రిడ్జ్ మధ్యభాగంలో రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేసి వాహనాల ప్రయాణాన్ని సాఫీగా మార్చాలని సూచించారు. అలాగే, బ్రిడ్జ్‌పై ఉన్న గుంతలు, పగుళ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, బ్రిడ్జ్ మీద ఉన్న పూల కుండలలో మొక్కలు సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, ప్రమాదాల సూచనలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నగర అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న అన్ని పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను దశలవారీగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలి

: రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

- జూన్ మొదటి వారానికి బైపాస్‌కేబుల్ బ్రిడ్జ్ మధ్య రిటైనింగ్ వాల్ పూర్తి చేయాలి
- మొక్కజొన్న 2.17 లక్షల టన్నులు, వరి 2,37,500 టన్నుల కొనుగోళ్ల లక్ష్యంగా వేగవంతం చేయాలి
- రూ 92 కోట్లతో 20 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్
- ఎస్టీపీ, యూజీడీ, రోప్‌వే అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలి







ఖమ్మం, నేటి శుభోదయ :::అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు చూపాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. పౌర సరఫరాలు, మార్కెటింగ్, మార్క్‌ఫెడ్, పంటల కొనుగోలు, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ ప్రగతి, ఖమ్మం నగర కార్పొరేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పంటల కొనుగోళ్లు, నగర అభివృద్ధి పనులను ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ మొదటి వారానికి బైపాస్ నుంచి కేబుల్ బ్రిడ్జ్ వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న గ్యాప్ కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఖమ్మం నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ఇండోర్ స్టేడియం, క్రికెట్ స్టేడియం, క్రీడాకారుల వసతి గృహాలు, అతిథి గృహం, కన్వెన్షన్ హాల్ వంటి సదుపాయాలతో 20 ఎకరాల్లో 92 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కనీసం 50 శాతం కేంద్ర నిధులు సమీకరించేలా చర్యలు తీసుకోవాలని, 200 మంది క్రీడాకారులకు వసతి కల్పించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సింథటిక్ రన్నింగ్ ట్రాక్ అత్యున్నత నాణ్యతతో నిర్మించబడిందని, దానికి సరైన నిర్వహణ, ఫెన్సింగ్ ఏర్పాటు చేసి త్వరలోనే క్రీడా కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా ప్రారంభోత్సవం చేయాలని తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్ డివైడర్ అధిక స్థలం ఆక్రమిస్తోందని, భవిష్యత్తులో మార్పులు చేయాలని, ఆకర్షణీయమైన మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి, వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఖమ్మం ఖిల్లాకు రోప్‌వే నిర్మాణంలో వర్షాల వల్ల పనులు ఆగకుండా అవసరమైన పనులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని, ఈ నెలలో బేస్‌మెంట్ పనులు పూర్తి చేయాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధి పనులు, పంటల కొనుగోళ్లు సమాంతరంగా జరగాలని, మార్కెట్ కాంపౌండ్ వాల్, మిగిలిన షెడ్లు ఈ నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు.మార్కెట్‌లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సోలార్ పవర్ వినియోగంపై ప్రణాళికలు సిద్ధం చేసి విద్యుత్ ఉత్పత్తి, వినియోగం, విక్రయం అంశాలపై నివేదిక సమర్పించాలని సూచించారు. వరదల సమయంలో మార్కెట్‌లో నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పంటల కొనుగోళ్లపై మంత్రి మాట్లాడుతూ ఏ కేంద్రంలోనూ గన్నీ బ్యాగుల కొరత రాకూడదని, అవసరమైన చోట అదనపు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పీఏసీఎస్‌లలో డిమాండ్ మేరకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిల్వ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరి కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని, ఇతర జిల్లాలతో సమన్వయం చేసుకుని వరి తరలింపులు చేపట్టాలని సూచించారు. జీపీఎస్ ట్రాకింగ్ ఉన్న వాహనాలనే వినియోగించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 4 లక్షల 34 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉండగా 2.17 లక్షల టన్నుల కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు 39 వేల టన్నులు కొనుగోలు చేశామని చెప్పారు. జిల్లాలో 72 వేల టన్నుల నిల్వ సామర్థ్యం ఉందని తెలిపారు. 2,37,500 మెట్రిక్ టన్నుల వరి కొనుగోళ్లకు 308 కేంద్రాలు ప్రతిపాదించగా, 240 కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. 45 లక్షల గన్నీ బ్యాగులు అందుబాటులో ఉన్నాయని వివరించారు.టీయూఎఫ్ఐడీసీ క్రింద 66 పనులు మంజూరు కాగా 63 పూర్తయ్యాయని, మిగిలిన 3 పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. సింథటిక్ ట్రాక్‌ను 5 లేయర్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించామని చెప్పారు.



వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో రోడ్డు, డివైడర్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ధంసలాపురం ఎస్టీపీ స్థలాన్ని మూడు రోజుల్లో అప్పగించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మార్కెట్ అభివృద్ధి పనులు జూలై చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మే నెలలో వేగంగా పనులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

-త్వరలో ఐటిఐ కాలేజీ ని ప్రారంభిస్తాం.

– వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్




ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూరు మండల కేంద్రంలోని కమ్మవారి కల్యాణ మండపంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారి పి. నాగిరెడ్డి అధ్యక్షతన వార్షిక విద్యా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై,మాట్లాడుతూ...విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ పలు సంస్కరణలు అమలు చేస్తున్నదని, నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ గురుకులం,తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం కొనసాగుతోందని వెల్లడించారు .ఏన్కూర్ మండలానికి ఐటిఐ కాలేజ్ ని. త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ చర్యలతో గ్రామీణ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. జూనియర్ కాలేజీకి హాస్టల్ మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా త్వరలో పబ్లిక్ స్కూల్ ను ఏన్కూరు లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు దృష్టి పెట్టాలని కోరారు. ముందుగా విద్యార్థులు సాంప్రదాయ బద్దంగా ఘన స్వాగతం పలికారు . ప్రైవేటు స్కూళ్లు వద్దు ప్రభుత్వ స్కూలు ముద్దు అంటూ సందేశం తో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. తెలంగాణ గీతాన్ని ఆలపించారు.. ఈ కార్యక్రమంలో ఏఎంఓ పి. ప్రభాకర్ రెడ్డి, ఆర్ఐ శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ గుగ్గులోత్ లచ్చిరాం నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసవి దేవి, రహీంబీ, లక్ష్మి, వేమురాజు, లావణ్య, వేణు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రభావతి రెడ్డి, జిల్లా కమిటీ కార్యదర్శి సామేలు, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేముల కష్టప్రసాద్, మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు, నిమ్మల నాగేశ్వరరావు,మాలోతు నరసింహారావు, పూర్ణకంటి మైసరావు, పంతగాని నరేష్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, వివిధ మండల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శంషాబాద్ గ్రామంలో
## 9.05 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ కల్పించిన హైడ్రా



రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(నేటి శుభోదయ):శంషాబాద్ గ్రామంలో 9.05 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రాధికారులు కబ్జా చేరనుండి రక్షణ కల్పించడం జరిగిందని శంషాబాద్ మండలం రెవెన్యూ సిబ్బంది తెలిపారు.దీని విలువ రూ.90 కోట్లకు పైగా ఉంటుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.సర్వే నంబర్ 626/2లో మొత్తం 176.05 ఎకరాల ప్రభుత్వ భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం ఉంది.అటవీ అభివృద్ధి సంస్థకు166 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.ఇంకా అక్కడ 9.05 ఎకరాల ప్రభుత్వ భూమి మిగిలింది.ఖస్రా పహాణీ( గ్రామ పాత రికార్డుల) ప్రకారం మొత్తం 176.05 ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో నమోదైంది.ఇందులోని 9.05 ఎకరాలను సీఎస్ (నిజాంలకు చెందిన భూములుగా పేర్కొంటూ కొంతమంది హక్కులు క్లైమ్ చేస్తున్నారు.ప్రభుత్వ భూమి అంటూ రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.మొత్తానికి ఈ వివాదం హైకోర్టులో పెండింగ్ ఉంది.తుది తీర్పు వచ్చే వరకూ ఈ భూమి స్వరూపాన్ని మార్చరాదని,అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు స్టే ఇచ్చింది.స్టేటస్ కో ఆదర్శ పట్టించుకోకుండా..తజమ్ముల్ 14 మొయినుద్దీన్ ఖాన్ అనే వ్యక్తి ఆ భూమిని చదును చేసి లే ఔట్గా మార్చినట్టు రంగరెడ్డి కలెక్టర్తో పాటు..శంషాబాద్ మున్సిపల్ అధికారులకు ప్రజావాణిలో ఫిర్యాదులందాయి.క్షేత్ర స్థాయిలో పరిశీలించగా..తజమ్ముల్ మొయినుద్దీన్ ఖాన్ 9.05 ఎకరాల భూమిని చదును చేసి..ప్రీకాస్ట్ గోడల ద్వారా ఆక్రమించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు.భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం ఆక్రమణలను తొలగించాలని మొయినుద్దీను సూచించారు.ఇవేవీ పట్టించుకోకుండా..అక్కడ కొన్ని ఇంటి స్థలాలు అమ్ముకున్నట్టు కూడా తెలుసుకున్నారు.రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఇదే విషయాన్ని హైడ్రాకు చెబుతూ..ఆక్రమణలు తొలగించాలని లేఖ రాశారు.రెవెన్యూ,మున్సిపల్ అధికారుల ఫిర్యాదుతో బుధవారం హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టి..9.05 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను తొలగించింది.చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది.ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.రెవెన్యూ అధికారులు,మున్సిపల్ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని పూర్తి అయ్యింది.

## మంత్రి జూపల్లి కృషితో అదనంగా 5 వేల టన్నుల శనగల కొనుగోలు

బీఆర్ఎస్ (టీఆర్ఎస్) నాయకుల విమర్శలపై తీవ్ర స్థాయి ధ్వజం

ప్రజాసేవలో ముందున్న మంత్రి జూపల్లిపై విమర్శలు చేస్తే సహించం ఖబర్దార్



చిన్నంబావి: ఏప్రిల్ 22 :వనపర్తి జిల్లా నేటి శుభోదయ: చిన్నంబావి మండల కేంద్రంలో బుధవారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ కొనుగోళ్లకు సంబంధించిన కీలక విషయాలతో పాటు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుపై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న విమర్శలకు తీవ్ర స్థాయిలో కౌంటర్ ఇచ్చారు.సమావేశంలోని ముఖ్యాంశాలు:శనగలకొనుగోలు:చిన్నంబావి మండలంలో రైతులు సుమారు 3,288.33 ఎకరాలలో శనగ పంటను సాగు చేశారు. కొప్పునూరు సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 7,565 బస్తాల శనగలను కొనుగోలు చేయడం జరిగింది.మంత్రి జూపల్లి చొరవ: రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తో ప్రత్యేకంగా మాట్లాడి.. అదనంగా మరో 5 వేల టన్నుల శనగలు కొనుగోలు చేయడానికి అనుమతులు తీసుకువచ్చారు. ఇందుకు రైతు పక్షాన మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. త్వరలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మండలంలో రైతులు 1,761.36 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేశారు. శనగల కొనుగోలు ప్రక్రియ పూర్తి కాగానే, చిన్నంబావిలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారి చేతుల మీదుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించనున్నాము. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నాయకులకు బహిరంగ సవాల్ అభివృద్ధి, ప్రజాసేవనే తపస్సుగా భావిస్తూ..దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నికార్సైన నాయకుడు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనపై టీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అడ్డగోలు విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాము.కొల్లాపూర్ తాలూకా చరిత్రలో మోసానికి సింబాలిక్ లీడర్ (బ్రాండ్ అంబాసిడర్) మీ లీడర్ హర్షవర్ధన్ రెడ్డి. అలాంటి వెర్రివెంగళప్ప నాయకుడికి వత్తాసు పలుకుతూ, చెక్కభజన చేస్తున్న స్థానిక చిన్నంబావి టీఆర్ఎస్ నాయకులకు మంత్రి జూపల్లిని విమర్శించే నైతిక హక్కు లేదు.వారు మంత్రి కాలి గోటి ధూళికి కూడా సరిపోరు.రాబోయే రోజుల్లో జూపల్లి నాయకత్వంలోనే విజయ బావుటా ఎగరేస్తాం..దమ్ముంటే మమ్మల్ని ఎదుర్కోవాలని టీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసురుతున్నాం.మీకు చేతనైంది కేవలం తిట్లు మాత్రమే. తిట్ల పోటీ పెట్టుకుందామంటే..నీళ్లు లేని బావి దగ్గరకు రండి తేల్చుకుందాం. అందులో ఎవరు ఓడిపోతే వాళ్ళు ఆ బావిలో దూకి చావాలి, అందుకు మీరు సిద్ధమేనా? అని స్థానిక నాయకులు ప్రతిపక్షాలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీను, పెద్ద దగడ ఉడతల భాస్కర్, మండల కార్యదర్శి అలిపిరి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ గారు, మండల కార్యదర్శి కురుమయ్య, వాల్మీకి తాలూకు యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు అధ్యక్షుడు రాజకుమార్ నాయుడు, వెంకటేశ్వరరావు,బిచ్చన్న , పెద్ద దగడ సర్పంచ్ భాస్కర్ యాదవ్,అమ్మాయి పల్లి సర్పంచ్ కవితా ప్రభంజనం గౌడ్ , యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ విభీషణ్ యాదవ్ ,మరియు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### బత్తిన్ని చిట్టెమ్మ కు నివాళులర్పించిన
## వైరా ఎమ్మెల్యే రాందాస్, శెట్టిపల్లి



ఏన్కూరు, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల పరిధిలోని జన్నారం గ్రామానికి చెందిన బత్తిన్ని కొండయ్య తల్లి బత్తిన్ని చిట్టెమ్మ దశదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మాజీ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు హాజరై, మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. చిట్టెమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, జిల్లా కమిటీ కార్యదర్శి సామెల్, మాలోతి నరసింహారావు, తోట రాధాకృష్ణ, స్వర్ణ ప్రహల్లాదరావు, చిన్న స్వామి, బద్రు, సర్పంచ్ లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ ప్రేమలతను సత్కరించిన మాల జర్నలిస్టులు

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 22 నేటి శుభోదయ: వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా (డిపిఆర్ఓ) అదనపు బాధ్యతలు చేపట్టిన బావండ్లపల్లి ప్రేమలతను బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మాల జర్నలిస్టు మర్యాదపూర్వకంగా కలసి ప్రేమలతకు బోకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యలపై అక్రిడిటేషన్ కార్డుల జారీ పై చర్చించారు. కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టు పరపతి సంఘం కార్యదర్శి బండి రవి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం శివ టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్ సీనియర్ రిపోర్టర్లు బందేల క్రిష్ణ, సోటాల హరినాద్, తరాల రవితేజ పాల్గొన్నారు

## విషాద కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ :: ఖమ్మం నగరంలో పలువురు ఆత్మీయుల మృతి పట్ల తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం పాత అగ్రహారంలో ఆళ్ళ వెంకటరెడ్డి, బోనకల్ రోడ్డులో హెడ్ కానిస్టేబుల్ పోలగాని శ్రీనివాసరావు, శ్రీరామ్ హిల్స్‌లో కార్పొరేటర్ కమర్తపు మురళి తల్లి బతుకమ్మ కుటుంబాలను ఆయన పరామర్శించారు. వారి చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం గాదె వాసుదేవరెడ్డి దశదిన కర్మలో పాల్గొని నివాళు లర్పించారు.

## నాడు మావోయిస్టుల కంచుకోట

**-- నేడు పర్యాటక కేంద్ర కోట**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: చత్తీస్గడ్ రాష్ట్రంలోని కొండగాం ఒకప్పుడు మావోయిస్టు ప్రభావం వల్ల ప్రమాదకరంగా భావించిన జిల్లాలోని కొండ, దుర్గమ్మ ప్రాంతాల్లోకి ప్రవేశించటం కష్టంగా ఉండేది. ఇప్పుడు అభివృద్ధికి, పర్యాటకానికి ఒక కొత్త గుర్తింపునిస్తోంది. కొండాగావ్ మారుతున్న పరిస్థితులతో ఈ ప్రాంత సహజ వనరులను మెరుగుపరచడానికి వాటిని పర్యాటకులతో అనుసంధానించడానికి పటిష్టమైన చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ విషయంలో పుష్పల్ గ్రామంలో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి చత్తీస్గడ్ అటవీశాఖ ప్రత్యేక ప్రయత్నాలు చేస్తుంది. పర్వతాల గుండా ప్రవహించే స్వచ్ఛమైన నది, దట్టమైన పచ్చని అడవులు, ప్రశాంతమైన సహజ పర్యావరణం, ఈ ప్రాంతాన్ని ఒక ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చాయి. ఈ సహజ సౌందర్యాన్ని పరిరక్షించి స్థానిక ప్రజలకు కొత్త ఉపాధి, ఆదాయ మార్గాలను కల్పిస్తూ, దీనిని ఒక అభివృద్ధి చెందిన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అటవీశాఖ యోచిస్తోంది. ఈ లోగా రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కేదార్ కశ్యప్ కూడా పుష్పల్ ప్రాంతాన్ని సందర్శించారు. నాడియ పీఠభూమి, చుట్టుపక్కల కొండల మధ్య విస్తరించి ఉన్న పుష్పల్ లోయ సహజ సౌందర్యాన్ని ఆయన అక్కడికక్కడే నిశితంగా పరిశీలించారు. మావోయిస్టు ప్రభావం తగ్గిన తర్వాత ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని, దీనిని పర్యాటక పటంలో ఒక ప్రముఖ ప్రదేశంగా నిలబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే కాలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి తో పాటు, పర్యావరణ, పర్యాటకాన్ని కూడ ప్రోత్సహిస్తామని తద్వారా ఈ ప్రాంతం స్థానిక స్థాయిలో కాకుండా జాతీయస్థాయిలో కూడ ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందగలదని అటవీ శాఖ మంత్రి కేదార్ కశ్యప్ పేర్కొన్నారు.

## భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎండీ జిందా


**భద్రాచలం పట్టణంలో భారీ సంబరాలు...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22,( నేటి శుభోదయ),తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన తాజా జిల్లా కమిటీలో భద్రాచలం పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు ఎండీ జిందా ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. దీర్ఘకాలంగా పార్టీకి సేవలందిస్తున్న ఆయనకు ఈ పదవి దక్కడం పట్ల కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిందా నియామకాన్ని పురస్కరించు కొని భద్రాచలం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా కొత్త కాలనీ ప్రాంతానికి చెందిన యువత అధిక సంఖ్యలో పాల్గొని సుమారు 100 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేస్తూ, జిందా అనుకూల నినాదాలు చేస్తూ యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం జిందాను కలసిన కార్యకర్తలు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ, జిందా ఎప్పటినుంచో పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుడని, అతని సేవలను గుర్తించి పార్టీ ఉన్నతాధికారులు ఈ బాధ్యతలు అప్పగించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎండీ జిందా మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ ఉన్నత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. అదేవిధంగా తన నియామకానికి కృషి చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. స్థానికంగా పార్టీ బలోపేతం, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, యువతను పార్టీ వైపు ఆకర్షించడం తన ప్రధాన లక్ష్యమని జిందా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తానికి, ఎండీ జిందా నియామకం భద్రాచలం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం టీజీజీడీఏ ఎన్నికలు ఏకగ్రీవం

**అధ్యక్షుడిగా డా. దుబ్బాసి ప్రవీణ్ కుమార్ ఎన్నిక.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 22,( నేటి శుభోదయ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం (మోడ్రన్ మెడిసిన్) యూనిట్‌కు 20262028 కాలానికి నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికలలో మొత్తం 06 నామినేషన్లు దాఖలవగా, అవన్నీ చెల్లుబాటు కావడంతో అన్ని పదవులకు పోటీ లేకుండానే అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా డా. దుబ్బాసి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డా. బి. సైదులు, కోశాధికారిగా డా. భూక్య వీరబాబు ఎన్నికయ్యారు. జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డా. రామవత్ బలోజి, డా. ఆర్. కరుణాకర్, డా. అజహర్ బాబా షేక్ ఎంపికయ్యారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి తిరస్కరణలు లేదా ఉపసంహరణలు నమోదు కాకుండా, మొత్తం 6 నామినేషన్లు చెల్లుబాటు కావడం విశేషం. కొత్తగా ఎన్నికైన కమిటీకి వైద్యుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తమ పదవీకాలంలో వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆకాంక్ష వ్యక్తమవుతోంది.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**: రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి – సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లింపు**

**– రైతుల ఖాతాలలో త్వరగా పంట చెల్లింపులు జమ**

**– నేలకొండపల్లిలో ప్యాక్స్ నాచేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం, నేలకొండపల్లి, అక్షిత మీడియా ::: రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం నేలకొండపల్లిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ నాచేపల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ బాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతుల పక్షపాత ప్రభుత్వంగా, నిరుద్యోగ యువతకు అండదండలుగా, మహిళలకు తోబుట్టువులా ప్రతి ప్రాంతానికి అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సహకరించక పోయిన పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఆనాటి పాలకులు వరి వేస్తే ఉరి అనే ఆంక్షలకు భిన్నంగా నేడు సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు క్వింటాల్ కు బోనస్ ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గతం కంటే అధికంగా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు వెనువెంటనే ఖాతాలలో నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. గత పాలకులు లక్ష రూపాయల రుణమాఫీ చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుంటే, మన ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే 21 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి 25 లక్షల మంది రైతన్నలకు రెండు లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు క్రింద 10 వేలు అందిస్తే మనం రైతు భరోసా క్రింద 12 వేలు ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న గోదాముల కంటే 200 శాతం అధికంగా నిర్మాణం చేసేందుకు కార్యాచరణ చేపట్టామని, ప్రైవేటు రంగానికి దీటుగా రైతన్నల కోసం ప్రభుత్వం కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తుందని త్వరలోనే ఇవి రైతులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత పాలకులు మనపై అప్పుల భారం మోపినప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమా లను అప్పులు, వడ్డీలు చెల్లిస్తూ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్షం సామాజిక మాధ్యమాన్ని ఆయుధంగా మార్చి అబద్దాలను ప్రచారం చేసినప్పటికీ ప్రతి ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారని మంత్రి తెలిపారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అధికంగా మొక్కజొన్న పంట ఉందని, పాలేరు నియోజక వర్గం పరిధిలో ఇప్పటివరకు ఆరు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఖమ్మం రూరల్ మండలంలో మరొక సెంటర్ ఓపెన్ చేయాలని మంత్రి ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతులు తూర్పార పట్టి నాణ్యమైన పంటను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, నాణ్యత ప్రమాణాలు గల పంటలు వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు. రోడ్లపై పంట వేసే సమయంలో తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు పెట్టాలని లేకపోతే రాత్రి సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి కొనుగోలు కేంద్రాలకు సమీపంలో గల రైస్ మిల్లుకు పంట తరలిస్తున్నామని అన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో విజయం సాధించిన తర్వాత మంత్రివర్యులుగా రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తూనే, స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి అవసరమైన నిధులు ప్రభుత్వం చేత మంజూరు చేయిస్తూ, స్థానికంగా అభివృద్ధి పనులు త్వరగా జరిగేలా మంత్రి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల కారణంగా రోడ్లు, చెరువులు మరమ్మతులకు గురయ్యాయని , ఆ సమస్యలను నేడు మంత్రి పరిష్కరించారని అన్నారు. ఇంటిపై నుంచి వెళ్లే కరెంటు వైర్ల తొలగింపు సమస్య దశాబ్దాల నుంచి పెండింగ్ ఉన్నప్పటికీ మంత్రి పొంగులేటి చూపించిన ప్రత్యేక చొరవ కారణంగా నేడు సమస్య పరిష్కారం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, సంబంధిత అధికారులు, సెంటర్ ఇంచార్జీ బి. అశోక్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో సి ఎం ఎస్ క్లీన్ స్వీప్ కార్యక్రమం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, ఎం.ఎ నగర్ కాలనీల లో నిర్వహించిన సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ లో భాగంగా మియాపూర్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ , తాజ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సి ఎం సి అధికారులు, జలమండలి అధికారులు మరియు కాలనీ వాసుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . కాలనీలలో క్లీన్ గా ఉంచాలనే ఉద్దేశంతో కాలనీలలో నివసించే ప్రతీ ఒక్కరూ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మోహన్ ముదిరాజ్, గంగాధర్, వినోద్, చిన్నా, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.


## కొత్తవాడ అంగన్వాడీ కేంద్రం-2 లో గ్రాడ్యుయేషన్ డే




నేటి ఈ స్ఫూర్తితో భవిష్యత్తులో చిన్నారులకు బంగారు బాట : అంగన్వాడి టీచర్ రాపోలు రాజేశ్వరి

వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 22 నేటి శుభోదయ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లోని కొత్తవాడ -2 అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని బుధవారం ఆటపాటలతో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కొత్తవాడ -2 స్థానిక అంగన్వాడి టీచర్ రాపోలు రాజేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే అభినందనలు తెలియజేసి మాట్లాడారు. అక్షరభ్యాసం పూర్తి చేసుకున్న ఐదేళ్ల లోపు పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించడమే గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యత అని వివరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించుకోవాలని, చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. నేటి ఈ స్ఫూర్తితో భవిష్యత్తు అంతా బంగారు బాట కావాలని మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈసందర్భంగా తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు గ్రేడ్లు ప్రకటించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ సెంటర్లలో ప్లే స్కూల్ విద్యను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్లే స్కూల్ కోసం అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ప్రీ స్కూల్ తల్లులు,బాలింతలు గర్భిణీలకు,పిల్లల పోషణ సంపూర్ణ ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఏ జోత్స్న, బి రాణి, ఆయాలు శ్రీమతి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డిపిఆర్ఓ ప్రేమలతను సత్కరించిన తూర్పు జర్నలిస్టులు



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 22 నేటి శుభోదయ :వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా (డిపిఆర్ఓ) అదనపు బాధ్యతలు చేపట్టిన బావండ్లపల్లి ప్రేమలతను బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన మాల జర్నలిస్టు మర్యాదపూర్వకంగా కలసి ప్రేమలతకు బోకే అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యలపై అక్రిడిటేషన్ కార్డుల జారీ పై చర్చించారు. కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టు పరపతి సంఘం కార్యదర్శి బండి రవి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం శివ టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్ సీనియర్ రిపోర్టర్లు బందేల క్రిష్ణ, సోటాల హరినాద్, తరాల రవితేజ పాల్గొన్నారు

## మల్లికార్జున ఖర్గే దేశ ప్రధాని టెర్రరిస్టుగా పోల్చడం నీ రాజకీయ నీతికి నిదర్శనం

**మల్లికార్జున ఖర్గే బేసరత్తుగా ప్రధాని నరేంద్ర మోడీకి బహిరంగ క్షమాపణ చెప్పే వరకు వదలం. ఉప్పరపల్లి చౌరస్తాలో మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దహనం:పసుపుల సందీప్ ముదిరాజ్**



రాజేంద్రనగర్,ఏప్రిల్ 22(నేటి శుభోదయ):ప్రతిపక్ష నాయకుడు దేశ ప్రధానిని ఓ టెర్రరిస్ట్ తో పోల్చడం దిక్కుమాలిన చర్యని రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ హెచ్చరించారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షతన ఉప్పరపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తమిళనాడు ఎన్నికల ప్రచారంలో చెన్నై బహిరంగ సభలో ఏఐడీఎంకే మద్దతు బిజెపికి ఎందుకు ఇస్తుంది,దక్షిణ భారతదేశానికి నరేంద్ర మోడీ ఎటువంటి సహాయం చేయలేదు అని ఆరోపించారు. మరి ప్రధాన మంత్రిని టెర్రరిస్టుగా వర్ణించి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మల్లికార్జున ఖర్గే దిష్టిబొమ్మ దానం చేసి,బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ డౌన్డౌన్ అని నినాదాలు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో కూడా కర్ణాటక ఎన్నికలలో భాగంగా మల్లికార్జున ఖర్గే భారతీయ జనతాపార్టీ నాయకులను విషపూరితమైన పాములతో వర్ణించడం జరిగిందన్నారు. మల్లికార్జున ఖర్గే మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే నీకు తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా దేశ ప్రధాని నరేంద్ర మోడీకి బేషరతుగా క్షమాపణ చెప్పి సమాజంలో నీకు విలువ నుండే విధంగా చూసుకోవాలని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమానికి శ్రీధర్,నారాయణ పెట్ జిల్లా ఇన్చార్జి బాల్ రెడ్డి,మహిళా మోర్చా వనిత రెడ్డి,మాజీ డివిజన్ అధ్యక్షుడు బాబురావు,శ్రీకాంత్ రెడ్డి,బండారి బాలకృష్ణ,రజనీకాంత్ గుప్తా,తిరుమలేష్,ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి,పవన్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి,సరిత రెడ్డి,అంబికా,రాకేష్ గౌడ్,పద్మావతి,జంగయ్య,జ్ఞానేశ్వర్,ప్రకాష్ రెడ్డి,స్వామి,విజయ్ యాదవ్,భూపాల్ ముదిరాజ్, ప్రవీణ్,బాల సాయి, నరేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఫ్ ఈక్వలిటీ ప్రాంగణంలో శ్రీ భగవద్ రామానుజచార్య స్వామి వారి 1009వ తిరునక్షత్ర మహోత్సవ వేడుకలు



రాజేంద్రనగర్,ఏప్రిల్22(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ శ్రీరామ నగరంలో స్టాట్యూ అఫ్ ఈక్వలిటీ ప్రాంగణంలో శ్రీ భగవద్ రామానుజచార్య స్వామి వారి 1009వ తిరునక్షత్ర మహోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తిరునక్షత్ర మహోత్సవ వేడుకల్లో తొలి రోజు ఉదయం సువర్ణ రామానుజ మూర్తికి తిరుమంజన సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ పూజలను త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించగా,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ ఆత్మ జ్ఞానం చాలా ముఖ్యమైనదన్నారు. శ్రీ భగవద్ రామానుజచార్య సమాజానికి అందించిన సమానత్య సందేశం అందరికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మైహోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వర్ రావు దంపతులు పాల్గొన్నారు. ఐదు రోజుల పాటు కొనసాగే ఈ వేడుకల్లో వివిధ ఆధ్యాత్మిక,భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.